నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 12 జనవరి 2024 | www.navatelangana.com

విలేకరులను దూషించిన సర్పంచ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

నవ తెలంగాణ హత్నూర



విధి నిర్వహణలో భాగంగా వార్త సేకరణకు వెళ్లిన విలేకరులపై దాడి చేసిన సర్పంచ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బుచ్చంద్ర డిమాండ్ చేశారు. హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామంలో సర్పంచ్ చంద్రగౌడ్ విలేకరులపై దాడి చేయడాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా బుచ్చంద్ర మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న మండల విలేకరులను తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులో వార్త సేకరణకు వెళ్లి ఫొటోలు తీస్తున్న క్రమంలో సర్పంచ్ చంద్రగౌడ్ దురుసుగా ప్రవర్తిస్తూ బైక్, సెల్ ఫోన్ దౌర్జన్యంగా తీసుకోవడమే కాకుండా ఒక దళిత విలేకరిని కులం పేరుతో దూషించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. దళిత విలేకరుని కులం పేరుతో దూషించిన చంద్రగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణానికి చెందిన అనూష హైదరాబాదులో చదువుకుంటూ సంక్రాంతి సెలవుల నిమిత్తం గురువారం సిద్దిపేటకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది. సెల్ఫోన్ తన సీటు కింద పడి పోయింది. అనూష సిద్దిపేట బస్టాండ్‌లో బస్సు దిగి చూసుకునేసరికి సెల్ఫోన్ కనిపించలేదు. వెంటనే ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. తండ్రి సహకారంతో సిద్దిపేట మోడరన్ బస్టాండ్‌లోని ఎంక్వైరీ కౌంటర్‌ను సంప్రదించారు. వెంటనే డ్రైవర్‌కు ఫోన్ చేశారు. డ్రైవరు బాలకిషన్ బస్సులో వెతకగా అనూష కూర్చున్న సీటు కింద ఫోన్ లభించింది. డిపో అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఖరీదైన ఫోన్‌ను అనూషకు అందజేశారు. డ్రైవర్ బాలకృష్ణకు అనూష కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్, సహ ఉద్యోగులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఎడిసి బాలకిషన్, నాగేందర్, స్టేషన్ మేనేజర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పునర్విభజనపై చర్చ

- జిల్లాలు, డివిజన్లు, మండలాల కూర్పుపై సమీక్ష
- నియోజకవర్గమంతా ఒకే జిల్లాలో ఉండేలా మార్పులు
- మూడు జిల్లాల పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గం
- సిద్దిపేట జిల్లాలో జనగాం నియోజకవర్గంలోని మండలాలు
- పక్క జిల్లా మానుకొండూరులోని బెజ్జంకి కూడా ఇక్కడే
- నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర సంగారెడ్డి జిల్లాలో..
- నారాయణఖేడలోని పెద్ద శంకరంపేట, అందోల్ పరిధిలోని రేగోడు, అల్లాదుర్గం మెదక్ జిల్లాలో
- నియోజకవర్గాల పునర్విభజనలో మార్పులు, చేర్పులు
- పటాన్‌చెరు, అల్లాదుర్గం, రామాయంపేట, చేర్యాల డివిజన్లకు ఛాన్స్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పాత మెదక్ జిల్లా మూడు జిల్లాలుగా విభజించబడింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని మండలాలతో పాటు పాత కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని కొన్ని మండలాలను కలుపుకుని సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు వల్ల పరిపాలనా సౌలభ్యం ఏర్పడింది. పరిపాలనా వికేంద్రీకరణకు దోహదపడింది. అయితే కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. నియోజకవర్గంలోని మండలాలన్నీ ఒకే జిల్లా పరిధిలోకి తీసుకొస్తే మంచిదనే చర్చ ఉంది. ఆ దిశగా సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పలు మార్పులు, చేర్పులు జరిగే అవకాశముందనే చర్చ వినిపిస్తుంది. ఇప్పటికే ఏర్పడిన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల కూర్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం పునర్విభజన చేసే అవకాశముందంటున్నారు. అదే జరిగితే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ పలు మార్పులు చేర్పులు జరగనున్నాయి. కొత్తగా ఏర్పడిన వాటిని రద్దు చేయకపోయినప్పటికీ వాటిల్లో లోపించిన సమతుల్యతను సరిచేసే అవకాశాలున్నాయంటున్నారు. ఒక నియోజకవర్గం పరిధిలోని మండలాలన్నింటినీ ఒకే జిల్లా పరిధిలోకి తీసుకొచ్చే అవకాశముంది. పలు కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తారంటున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగనున్న నేపథ్యంలో ఆ మార్పులకు అనుగుణంగా కూర్పు చేయాల్సి ఉంటది.

రెవెన్యూ విడిజన్ల ఏర్పాటుకు డిమాండ్

ప్రభుత్వం చేర్పులు మార్పులకు పూనుకుంటే పలు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాల్సి వస్తది. ఎప్పటి నుంచో రెవెన్యూ డివిజన్ల కోసం ఆయా ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చాలా చోట్ల ఉద్యమాలు చేపట్టారు. ఇప్పటికీ పోరాడుతునే ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్, గజ్వేల్, సిద్దిపేట మూడు రెవెన్యూ డివిజన్లున్నాయి. చేర్యాలను కూడా రెవెన్యూ డివిజన్ చేయాలనే డిమాండ్ ఉంది. ఆ ప్రాంత ప్రజలు జేఏసీగా ఏర్పడి ఏడాదికిపైగా ఉద్యమం చేస్తూ వస్తున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అదే విధంగా సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్, అందోల్-జోగిపేట, నారాయణఖేడ్, సంగారెడ్డి నాలుగు రెవెన్యూ డివిజన్లు మాత్రమే ఉన్నాయి. పటాన్‌చెరును కూడా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు పటాన్‌చెరులో పర్యటించిన అప్పటి సీఎం కేసీఆర్ పటాన్‌చెరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో అమలు కాలేదు. ప్రస్తుత మార్పుల్లో పటాన్‌చెరు డివిజన్ కానుంది. మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మూడు రెవెన్యూ డివిజన్లున్నాయి. పాత నియోజకవర్గ కేంద్రమైన రామాయంపేటతో పాటు అల్లాదుర్గంను కూడా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఎన్నికలకు ముందు రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినా అమలు కాలేదు. కొత్తగా రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తే ప్రస్తుతమున్న రెవెన్యూ డివిజన్ల పరిధి కూడా మారే అవకాశముంటది.

ఒకే జిల్లా కిందికి నియోజకవర్గంలోని మండలాలు

ఒక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండలాలన్నీ ఒకే జిల్లా పరిధిలో ఉండేలా మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తున్నట్లు చెబుతున్నారు. అదే జరిగితే సిద్దిపేట జిల్లాలోని పలు మండలాలు మారే అవకాశముంది. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోకజవర్గ కేంద్రం గతంలో పాత కరీంనగర్ జిల్లాలో ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో ఏడు మండలాలున్నాయి. వీటిల్లో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలు సిద్దిపేట జిల్లా పరిధిలో ఉండగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు పాత వరంగల్ జిల్లాలో ఉన్నాయి. సైదాపూర్, చిగురుమామిడి మండలాలు పాత కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఒక నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలు మూడు జిల్లాల పరిధిలో ఉండడం వల్ల పరిపాలనా ఇబ్బందులతో పాటు అభివృద్ధిపై కేంద్రీకరించే విషయంలోనూ ఇబ్బందులేర్పడుతున్నాయనే చర్చ ఉంది. ఒకే నియోజకవర్గంలోని అన్ని మండలాలాల్ని ఒకే జిల్లా పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తే హుస్నాబాద్‌తో పాటు సిద్దిపేట జిల్లాల్లోరి కోహెడ, అక్కన్నపేటలను కరీంనగర్ జిల్లాలో కలుపుతారా..? అలా చేస్తే వరంగల్ జిల్లాలోని రెండు మండలాల పరిస్థితి ఏమిటీ అనే చర్చ ఉంది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన మాత్రం హుస్నాబాద్ నియోజకవర్గం పాత కరీంనగర్ జిల్లా పరిధిలోనే ఉండాలనే అభిప్రాయంతో ఉన్నట్లు చెబుతున్నారు.

ఎందుకంటే బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రాన్ని సిద్దిపేట జిల్లాలో కలిపినప్పుడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తూ ఉద్యమం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున మంత్రి తమ పార్టీ ప్రయోజనాల కోసం మార్పులు చేర్పులు చేయిస్తారా..? లేక ప్రజల ప్రయోజనాల దృష్టా మార్పులు చేస్తారా..? అనేది చూడాలి. హుస్నాబాద్‌తో పాటు కోహెడ, అక్కన్నపేట మండలాలు సిద్దిపేట జిల్లాలో ఉన్నందున సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట లేదంటే మరో సమీప మండలాన్ని కలిపి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట జిల్లాలోనే పూర్తిగా ఉండేలా చేయాలనే అభిప్రాయాన్ని స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పాత వరంగల్ జిల్లాలోని జనగాం నియోకజవర్గం పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలు సిద్దిపేట జిల్లాలో ఉన్నాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్ని ఒకే జిల్లా పరిధిలో ఉంచాల్సి వస్తే సిద్దిపేట జిల్లాలోని ఆ నాలుగు ఆ మండలాల్ని జనగాం జిల్లాలో కలుపుతారా..? అనేది చూడాలి. అలా కలిపితే జనగాం నియోజకవర్గమంతా ఒకే జిల్లా పరిధిలోకి వస్తది. అందుకు ఆ నాలుగు మండలాల ప్రజల అభిప్రాయం ఎలా ఉంటుంది అనేది చూడాలి.

మండలాల మార్పులపై చర్చ

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లో ఉన్న మండలాల్లో కొన్నింటిని అటు ఇటుగా మార్పులు చేయాలనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడమే కాకుండా నియోకజవర్గంలోని అన్ని మండలాల్ని ఒకే జిల్లా పరిధిలోకి తేవాల్సి వస్తే కొన్ని మండలాల మార్పులు తప్పవు. నారాయణఖేడ్ నియోకవర్గం పరిధిలో ఉన్న పెద్ద శంకరంపేట మండలం మెదక్ జిల్లాలో ఉంది. పెద్ద శంకరంపేటను సంగారెడ్డి జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉంది.

అలాగే రేగోడు, అల్లాదుర్గం మండలాలు కూడా సంగారెడ్డి జిల్లాలోని అందోల్ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. ఆ రెండు మండలాలు మాత్రం మెదక్ జిల్లా పరిధిలో చేర్చారు. వాటిని కూడా సంగారెడ్డి పరిధిలోకి తీసుకురావాలంటున్నారు. ఇక నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని హత్నూర మండలం ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో ఉంది. నియోజకవర్గంలోని మండలాలన్నీ ఒకే జిల్లా పరిధిలోకి తీసుకరావాల్సి వస్తే హత్నూరను మెదక్ జిల్లాకు మార్పు చేస్తారా అనేది చూడాలి. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మండలాల మార్పు, డివిజన్ల ఏర్పాటు అనేది మంత్రి దామోదర రాజనర్సింహ, సిద్దిపేట జిల్లాలోని మండలాల మార్పు, డివిజన్ల ఏర్పాటు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపాదనల మేరకే మార్పులు జరుగుతాయంటున్నారు.

పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన విభజన వల్ల ప్రజలకు పరిపాలనా సౌలభ్యం ఏర్పడింది. మరింత సౌలభ్యం, సౌకర్యం కోసం ఇంకొన్ని మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తుంది. ఒక నియోజకవర్గం పరిధిలో ఉన్న మండలాలన్నీ ఒకే జిల్లా పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన వినిపిస్తుంది. కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కోసం డిమాండ్ ఉన్నందున వాటిని కూడా పరిశీలించనున్నారు. జిల్లాల ఏర్పాటులో మార్పులు చేయనప్పటికీ రెవెన్యూ డివిజన్లు, ఆయా మండలాల కూర్పు ఎలా చేయాలనే విషయంపై ప్రభుత్వం నిపుణుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం చేసిన జిల్లా, డివిజన్, మండలాల కూర్పుపై పునర్విభజన తప్పదంటున్నారు.

అస్తవ్యస్త విద్యుత్ సరఫరాను నిరసిస్తూ..

సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

నవతెలంగాణ వట్‌పల్లి



అస్తవ్యస్త విద్యుత్ సరఫరాతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మేడికుంద గ్రామ రైతులు ఆరోపించారు. గురువారం మేడికుంద గ్రామానికి చెందిన రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించి విద్యుత్ ఆపరేటర్లను నిలదీశారు. వారం రోజులుగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో వ్యవసాయ బోరు బావుల వద్ద ఉల్లిగడ్డ, పొద్దుతిరుగుడు, తెల్ల జొన్న పంటలకు నీటి తడులు పెట్టలేకపోతున్నామని అన్నారు. రోజుకు 8 నుండి 15 సార్లు ట్రిప్ అవుతుండడంతో నీటి తడులు పారడం గగనంగా మారిందన్నారు. మూడు రోజులుగా సబ్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆపరేటర్ల నుండి రైతులకు సమాధానం రాకపోవడంతో సమస్యను పరిష్కారమయ్యే వరకు ఇక్కడి నుండి కదిలి లేదని భీష్మించుకు కూర్చున్నారు. ట్రాన్స్ ఏఈకి సమాచారం ఇచ్చారు. సబ్ స్టేషన్ కెపాసిటీ సరిపోకపోవడంతో విద్యుత్ సమస్య తలెత్తుతోందని చెప్పారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఏఈ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఏఈ హామీ నిలబెట్టుకోకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏర్పడని విద్యుత్ అంతరాయం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంతరాయం ఏర్పడుతోందని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పోతులపగుడ గ్రామానికి వచ్చినప్పుడు కావాలనే విద్యుత్ అంతరాయాన్ని సృష్టించారని అధికారులపై రైతులు మండిపడ్డారు. పార్టీలకు కొమ్ము కాయకుండా దేశానికి అన్నం పెట్టే రైతులకు ద్రోహం చేయకుండా అధికారులు వైఖరి మార్చుకోవాలని సూచించారు. వైఖరిలో మార్పు రాకుంటే తీవ్ర పరిణామాలను చవి చూడాల్సి వస్తుందని ఆపరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు ఖర్చురావ్, శంకరప్ప, లక్ష్మణ్, వీరన్న, విష్ణు, కాష్ అప్ప, నాగయ్య, బేతయ్య, మారుతిరావు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలు జ్ఞాన కేంద్రాలుగా ఉండాలి

ప్రొఫెసర్ జంధ్యాల బీజీ తిలక్

నవ తెలంగాణ - పటాన్‌చెరు



విశ్వవిద్యాలయాలు కర్మాగారాలుగా కాకుండా జ్ఞాన సముపార్జన కేంద్రాలుగా ఉండాలని, 2020 జాతీయ విద్యా విధానాన్ని ఉటంకిస్తూ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్, ఇండియా పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ జంధ్యాల బి.జి.తిలక్ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆయన 'విశ్వవిద్యాలయాలు-అంతరించిపోతున్న జాతులు?' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. విజ్ఞాన వృద్ధిని పెంపొందించడానికి, మేధో ఉత్తేజాన్ని అందించడానికి విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన నొక్కి చెప్పారు. పరిపుష్టమైన ఆర్థిక వనరులు, అధ్యాపకులకు మంచి వేతనాలు విశ్వవిద్యాలయాలను పునరుజ్జీవింపజేయడంలో తోడ్పడతాయన్నారు. అధ్యాపకులు నియామకంలో వైవిధ్యం ఉండాలని, వారు విద్యార్థులతో మమేకం కావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అలాగే వ్యక్తులు, సమాజం.రెండింటికీ అధిక రాబడినిచ్చే ప్రజా ప్రయోజనంగా ఉన్నత విద్యలో పెట్టుబడి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని పరిచయం చేయగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ దీప్శిఖా సాహూ వందన సమర్పణతో ముగిసింది. ఈ ఆతిథ్య ఉపన్యాసానికి అటు అధ్యాపకులు, ఇటు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. ప్రొఫెసర్ తిలక్ సందేహాలను నివృత్తి చేయడమే గాక, విశ్వవిద్యాలయాల భవిష్యత్తుపై లోతైన అవగాహనను కల్పించారు. సోషియాలజీ విభాగం క్లిష్టమైన ఆలోచనలను ప్రేరేపించే, ముఖ్యమైన సామాజిక సమస్యలపై అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహించడం అనవాయితీగా పెట్టుకుంది.

ప్రజలకు, ప్రభుత్వానికి పత్రికలు అనుసంధానంగా ఉండాలి

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్‌రావు
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ హవేలీ ఘనపూర్




సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పని చేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో నవ తెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నవ తెలంగాణ పత్రిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటుందని తెలిపారు. పత్రికల ద్వారా సమాజంలో ప్రజలకు ప్రభుత్వ సమాచారం త్వరగా తెలిసే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు.పత్రికలు సమాజంలో సమస్యలను వెలికి తీయడంలో ముందుండాలని, ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఎంపీడీవో శ్రీరామ్, తహసిల్దార్ నారాయణ, జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శు గౌడ్, ఉప్పల రాజేష్ బొజ్జ పవన్ చిట్యాల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సర్దన బాలకిషన్ రావు, అక్బర్, మొండి పద్మారావు, నోముల శ్రీకాంత్, మామిండ్ల సాయిలు, వెంకట్ గౌడ్, పోశెట్టి, సాయిబాబా, బాల పోచయ్య లంబాడి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు లేక చేపల మృత్యువాత


- ఎగబడి ఎత్తుకెళ్లిన పైతర గ్రామస్తులు

నవతెలంగాణ- కొల్చారం



మండలంలోని పైతర శివారులో గల మంజీరా చెక్ డ్యామ్‌లో నీరు లేక చేపలు పెద్ద సంఖ్యలో విలవిల లాడుతూ గురువారం మృత్యువాత పడ్డాయి. మరికొన్ని చేపలు ప్రాణాలతో ఉండగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పట్టుకుని తీసుకెళ్లారు. చెక్ డాం ముందు చిన్న చిన్న మడుగులో ఉన్న నీరు అడుగంటి పోవడంతో చేపలు విలవిలలాడాయి. ఇప్పటికే సింగూర్ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల అయిన విషయం అందరికీ తెలిసింది. మరో రెండు రోజుల్లో సింగూరు జలాలు మంజీరాకు చేరుకునే తరుణంలో చేపలు మృతి చెందడం బాధించింది.

భూమి శిస్తుకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాటం



నవతెలంగాణ - నార్సింగి: స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని మండల అధ్యక్షుడు సంపంగి నిఖిల్ పిలుపు నిచ్చారు. మండలంలోని వడ్డెరకాలనీలో నిఖిల్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వడ్డేర కాలనీ వద్ద ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నార్సింగి మండల అధ్యక్షుడు సంపంగి నిఖిల్, యాదగిరి, ఎల్లయ్య యూత్ సభ్యులు విఠల్, సందీప్, నవీన్, స్వామి, అశోక్, రమేష్, శేఖర్, బన్నీ సంతు, చిన్ని, శ్రీను, చరణ్, రాజు, నరిసింహులు, వెంకట్, కిషన్, మల్లయ్య రాములు, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - మెదక్: సంక్రాంతి పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలోని మహిళా బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ సమక్షంలో జరిగిన ముగ్గుల పోటీలకు టీసీవై పార్టీ మెదక్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి వనపర్తి రోహిత్, పట్టణ ఎస్ఐ పోచయ్య విచ్చేశారు.

పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ - మెదక్




రానున్న లోకసభ ఎన్నికల-2024ను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మెదక్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మెదక్ - 06 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా ఎస్పీ డా. బి బాలస్వామి, సిద్దిపేట అదనపు కలెక్టరు గరిమా అగర్వాల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న లోకసభ ఎన్నికల కోసం జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, సంగారెడ్డి, పటన్ చెరువు నియోజకవర్గాలలో వనరబుల్ మ్యాపింగ్ తయారు చేయాలని, ఫామ్6, ఫామ్8 లు పెండింగ్ లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని, ఫామ్ ప్రాసెస్ ఏది పెండింగ్ లో ఉండోద్దని తెలిపారు. స్వీప్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఎన్నికల సిబ్బందిని నియమించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్ఎస్టి, ఏటి, విఎస్టి ఎఫ్ఎస్టీ ఎఫ్ ఎస్, ఎంసిసి లాంటి అన్ని టీమ్ లను పకడ్బందీగా నియమించాలని, నూతన టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. 7 నియోజకవర్గాలకు నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ లను అధికారులు పరిశీలించాలన్నారు. ఓటరు నమోదు పూర్తిచేయాలని, ఓటరు నమోదులో ఫోటో మార్పు, డబుల్ ఎంట్రీ, చిరునామా మార్పు, మరణించిన వారి వివరాలు సరిచూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వలని, 1,2 వ ర్యా%శీ%డమైజేషన్ పూర్తి చేయాలని, పోస్టల్ బ్యాలెట్, ఫామ్ 12 ను పూర్తి చేయాలని, ఓటరు జాబితాను చివరి పబ్లికేషన్ కు పూర్తి చేసి అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిద్దిపేట అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్, ఆర్డీఓలు, తహశీల్దార్లు, అదనపు ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌కు చేరిన ప్రొటోకాల్ వివాదం

- సదాశివపేటలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ శ్రేణుల గొడవ
- ప్రోటోకాల్ హోదాలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి
- స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ఛీఫ్ సెక్రటరీకి పిర్యాదు చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రోటోకాల్ వివాదం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రోటోకాల్ వివాదం చిలికి చిలికి గాలివానలా మారుతోంది. ఇటీవల జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా సన్నాహక సమావేశంతో పాటు జెడ్పీ సమావేశంలోనూ ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు చర్చ జరిపారు. జిల్లా ఇంచార్జీ మంత్రిగా వచ్చిన కొండా సురేఖతో పాటు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి కూడా తీసుకొచ్చారు. అయినా సరే సదాశివపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వర్సెస్ డీసీసీ అధ్యక్షురాలు తూర్పు నిర్మలారెడ్డి మధ్య ప్రోటోకాల వివాదం చెలరేగింది. బీఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ప్రోటోకాల్ ఉల్లంఘన గురించి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంత కుమారికి లేఖ రాశారు. శాసన సభ్యుల ప్రోటోకాల్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిపై ఉంటది. సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనపై వారిద్దరికీ పిర్యాదు చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో తగిన గౌరవం ఇవ్వట్లేదంటున్నారు. చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయినా సరే వాళ్లే ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారంటూ బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, అప్పటి జిల్లా కలెక్టర్ శరత్‌తో పాటు డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతకు ముందే మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. తాను సంగారెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోయినందన తన సతీమణి నిర్మలారెడ్డి డిసీసీ అధ్యక్షురాలుగా ఉన్నందున ఆమెను కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా గౌరవించాలంటూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తనను కాకుండా తన సతీమణిని నియోజకవర్గంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవాలని కోరడంతో అధికారులు సైతం ఆమెను పిలుస్తున్నారు. అందులో భాగంగానే సదాశివపేటలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో పాటు డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల గురించి చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యేకు కాకుండా పార్టీ అధ్యక్షురాలుకు ప్రోటోకాల్ ప్రాధాన్యత ఎలా ఇస్తారంటూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు సైతం ప్రోటోకాల్ విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటూ చింత ప్రభాకర్ ఏకంగా స్పీకర్ గడ్డం ప్రసాదరావుకు లేఖ రూపంలో పిర్యాదు చేశారు. స్పీకర్‌కు లేఖ రాసినందున ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వివరణ కోరే అవకాశముంది. ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రోటోకాల్ విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం నుంచి సూచించే అవకాశంలేకపోలేదు.

గతంలో చింత ప్రభాకర్ సైతం

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తూర్పు జగ్గారెడ్డి ఉన్నారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం పాల్గొనాల్సి ఉన్నా ఆయన దూరంగా ఉన్నారు. ఇదే అదునుగా మాజీ ఎమ్మెల్యేగా ఉన్న చింత ప్రభాకర్ పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో వేదికపై ఆశీనులయ్యారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు వెంట ప్రోటోకాల్ పద్దతిలో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొంత కాలం తర్వాత ఆయనకు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడంతో పూర్తి స్థాయిలో ప్రోటోకాల్ హోదాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం ఇదే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ప్రజా ప్రతినిధి కాకుండానే చింత ప్రభాకర్ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న వివరాలు, ఫోటోలను కాంగ్రెస్ వాళ్లు ప్రచారం చేస్తున్నారు.

ఇతర ప్రాంతాల్లోనూ ఇదే వివాదం

నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కాకుండా ఎన్నికల్లో ఓడిపోయిన ఆవుల రాజిరెడ్డికి ప్రాధాన్యత ఇస్తున్నారంటున్నారు. సునీతాలక్ష్మారెడ్డి ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రస్తావించి కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు ప్రజా పాలన కార్యక్రమం గురించి జిల్లా ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సన్నాహక సమావేశంలోనూ ప్రోటోకాల్ ఉల్లంఘన గురించి సునీతాలక్ష్మారెడ్డి ప్రస్తావించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు ఎమ్మెల్యేలు మాణిక్యరావు, గూడెంమహిపాల్‌రెడ్డి సైతం ఇదే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు.

గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లోనూ ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొంటున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో మాజీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకుల్ని సైతం వేదికపైకి ఆహ్వానిస్తున్నారు.

మతోన్మాదం విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

- కొత్త క్రిమినల్ చట్టాలు వెనక్కి తీసుకోవాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవతెలంగాణ - మెదక్



బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మతోన్మాదం విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ దేశానికి తీవ్ర నష్టం కలిగిస్తూ పాలన కొనసాగిస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. గురువారం మెదక్ కెవల్ కిషన్ (సీఐటీయూ) భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విధానాలు రెచ్చ కోట్టే విధంగా వ్యవహరిస్తూ ఒకే మతానికి అనుకూలంగా వ్యవహరిస్తూ దేశ శ్రేయసుకు భంగం కలిగిస్తుందని మండిపడ్డారు. నిరంకుశంగా వ్యవహరిం చడం మానుకోవాలని ఇదే దేశ ప్రజలకు రక్షణ అని గుర్తుచేశారు. కేవలం 5 కార్పొరేట్ శక్తులకు, వ్యక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలు అపచెప్పడం, అమ్మేయడం సరికాదన్నారు. ఇప్పటికే కేంద్రం రైల్వే, బిఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థలు కార్పొరేట్లు అప్పగించారని గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం లేకుండా చేస్తానని చెప్పిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు. నోట్ల రద్దు మూలంగా ప్రజలకంటే పెద్ద పెద్ద ప్రవేటు సంస్థలకే మేలు జరిగిందన్నారు. భారతదేశం లౌకిక, ప్రజాస్వామ్య దేశమని, కానీ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వమే అయోధ్యను ప్రత్యేకంగా చొరవ చూపిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలన చేస్తుందన్నారు. గతంలో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి, రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ కొత్త క్రిమినల్ చట్టాలు తీసుకురావడంతో అనేక మంది డ్రైవర్లు ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం క్రిమినల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సీఐటీయూ అధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్ రెడ్డి, బస్వరాజు, ఉపాధ్యక్షుడు మల్లేశం, కడారి నాగరాజు, కోశాధికారి నర్సమ్మ, సహాయ కార్యదర్శిలు నాగేందర్ రెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కేబీఎస్‌పై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుల భూములను అక్రమంగా ఆక్రమించుకొని మైనింగ్ చేస్తున్న కేబీఎస్ ఇండస్ట్రీపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామ శివారులో అక్రమంగా రైతుల భూములను మైనింగ్ చేస్తూ 33 ఫీట్ల ప్రభుత్వ నక్షబాట దారి మూసివేయడంతో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ రైతులు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి పరమేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి మాట్లాడుతూ ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామ శివారులో కేబీఎస్ ఇండస్ట్రీ గత పది సంవత్సరాల నుంచి అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని అన్నారు. 'సర్వే నంబర్ 21లో మాత్రమే పరిమిషన్ ఉండగా 180, 179 సర్వే నంబర్లు భూమి కొన్నామునే సాకుతో పక్కనే ఉన్న 177 సర్వే నంబర్‌లో దాదాపు 83 ఎకరాల భూమిని 1971లో రైతులకు పట్టాలు ఇచ్చింది అప్పటి ప్రభుత్వం. మైనింగ్ అధికారులు పక్కనే ఉన్నా... రైతులకు తెలియకుండానే జేసీబీలతో భూమిని ఆక్రమించుకొని మొత్తం గోతులు తీసి మైనింగ్ వ్యాపారం చేస్తున్నారు' అని ఆరోపించారు. ఎవరన్నా రైతులు ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతుల భూమిని ఆక్రమించుకున్న కేబీఎస్ ఇండస్ట్రీపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. దారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, రైతులు సంజీవ్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన నేతలు




నవతెలంగాణ- జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలను జిన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి బృందం గురువారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను, వంటశాలను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఇతరత్రా అంశాలపై విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉన్నాయా అనే విషయంపై చర్చించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను చక్కగా చూసుకున్న చూసుకుంటున్నారని ప్రశంసించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బ్రహ్మేంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్ బాలరాజు, బొమ్మల కుంట సూరి, ప్రిన్సిపాల్ మసూదన్ రెడ్డి విద్యార్థులు బృందం పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న పోరాటం మరువలేనిది



నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయమని ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్ గ్రామంలో వడ్డేఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహనియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్, మంజలి శ్రీనివాస్, ఈశ్వర్,రాజు,నగేష్, రాము,రాయుడు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులుగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా కృష్ణ, సలహాదారులుగా సంజీవ్, సురేందర్, కిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకటేశం, లక్ష్మణ్, రవి, సంపత్, స్వామి పరమేశ్వర్, సతీష్, విష్ణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

జెడ్పీహెచ్ఎస్‌లో సంక్రాంతి ఉత్సవాలు



నవతెలంగాణ-మద్దూరు

సంక్రాంతి సంబరాలలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి సాహితీ, రెండవ బహుమతి శృతి, మూడవ బహుమతి శివానిలు గెలుపొందడంతో వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సర్వర్, కాజా, శ్రీనివాస్, కార్తీక్, రామకృష్ణ, జావిద రజిని వకీల్ స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రాముఖ్యత చాలా ముఖ్యమైనది



నవతెలంగాణ జహీరాబాద్

సమాజంలో మీడియా ప్రాముఖ్యత చాలా ముఖ్యమైందని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ఫక్రుద్దీన్ అలీ మహమ్మద్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఇస్లామిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 'మీడియా మరియు దాని ప్రాముఖ్యత మరియు ప్రయోజనం' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన ఆయన మాట్లాడుతూ మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఉందని, జర్నలిస్టులు విలువైనవారని అన్నారు. ఐదు అంశాలను ప్రస్తావిస్తూ మీడియా ద్వారా సత్య సందేశాన్ని అందించాలన్నారు. మతానికి ఆహ్వానం, సోషల్ మీడియా ప్రలోభాలు మీడియాను నియంత్రించడం, నిరోధించడం ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా బలమైన చట్టాలు అవసరమన్నారు. సోషల్ మీడియాలో బాధ్యత లేకపోవడంతో మంచికంటే చెడు ఎక్కువ ప్రచారం జరుగుతుందని తెలిపారు. ఇది మంచి పరిణామం కాదని అన్నారు. అనంతరం వారి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ముహమ్మద్ అదునాల్,. ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ మొయినుద్దీన్ , మహమ్మద్ నజీమ్ గోరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరాకాలనీ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులు గాలిపటాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు స్థానిక మండల విద్యాధికారి దశరథ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ముగ్గుల పోటీలు



నవ తెలంగాణ -కొండాపూర్

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో గల రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నిఖిల్ రంగరాజు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను, తెలుగు సంస్కృతిని, ప్రతిబింబించడమే పండుగలు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇటువంటి పండుగలను మరవకుండా, పండుగ వేడుకలను జరుపుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. పండగ యొక్క గొప్పతనాన్ని సాంప్రదాయాన్ని మరవకూడదని నేటి తరానికి కూడా సంక్రాంతి పండుగ ముఖ్య ఉద్దేశం తెలియజేయడానికి ఈ ముగ్గుల పోటీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నప్పటికీ శ్వేత, వీణ, సుమిత్ర విద్యార్థుల తల్లుల ప్రతిభ కనబరచడంతో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుష్మ దుబే, చీఫ్ అడ్మిన్ శివ నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గజ్జల శిరీష, ఇంగ్లీష్ టీచర్ మీనాక్షి, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

నవతెలంగాణ-సంగారెడ్డి

ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 19 వరకు రోజువారీ స్వీప్ కార్యక్రమాల షెడ్యూల్ ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ నెల 19వ తేదీ వరకు జిల్లాలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, గేటెడ్ కమ్యూనిటీలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సిఎస్ఆర్ నోడల్ అధికారి, పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులతో కలిసి సందర్శించి, పరిశ్రమలలో వర్కర్లతో ఓటర్ అవేర్నెస్ ఫోరమ్స్ ఏర్పాటు చేసి, ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్ ఓ లు, బి ఎల్ వో లు మున్సిపల్ కమిషనర్లు గేటెడ్ కమ్యూనిటీ లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌లతో సమావేశాలు నిర్వహించి పట్టణ ప్రాంత ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 12న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఓటరు జాబితాను చదివి వినిపించి, జాబితాలో అర్హులు ఎవరైనా లేనట్లయితే ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో 12న ఉదయం 9 గంటలకు పట్టణంలోని ఐబి నుండి పాత బస్టాండ్ వరకు యువ ఓటర్లు, కళాశాలల విద్యార్థులు, యువత, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో రంగోలి పోటీలు, కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 12 నుండి 17 వరకు నియోజకవర్గ కేంద్రాలలో బైక్/సైకిల్ ర్యాలీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 17న ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తారని, 18 న జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులు, వృద్ధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన



కల్పిస్తారన్నారు. తేదీ 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 22 వరకు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని కోరారు.

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

నవ తెలంగాణ - పటాన్‌చెరు

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించేలా యజమాన్యం కృషి చేయాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతిరెడ్డిగారి అంతిరెడ్డి అన్నారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం మండలంలోని ఇంద్రేశం గ్రామం లో గల ది మాస్టర్ మైండ్స్ స్కూల్లో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ది మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ రాజు సంఘాని, డైరెక్టర్ నాగరాజు ల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ దీప భోగి మంటలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామేశ్వరం బండ మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతి రెడ్డి గారి అంతిరెడ్డి,ఇంద్రేశం సర్పంచ్ నర్సింగరావు లు పాల్గొన్నారు, ముగ్గుల పోటీలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి గీత శ్రీ, రెండవ బహుమతి యమున, మూడో బహుమతి ప్రమీల, కన్సోలేషన్ బహుమతి మౌనిక లకు బహుమతులను అందజేశారు. ఇంద్రేశం సర్పంచ్ నర్సింలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డిగారి అంతిరెడ్డి ల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ది మాస్టర్ మైండ్స్ యాజమాన్యం



అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదివి రేపటి భావిభారత పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.సంక్రాంతి పండుగ భోగి, మకర సంక్రాంతి పండగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8న ఓటర్ల తుది జాబితా

నవతెలంగాణ జోగిపేట

వచ్చేనెల 8న ఓటర్ లిస్ట్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని జోగిపేట ఆర్డీఓ పాండు తెలిపారు. గురువారం అందోలు ఆర్డీఓ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలన్నదే ముఖ్య ఉద్దేశమని, కమిషన్ ఆదేశాల మేరకు ప్రణాళికతో ఓటు హక్కుకు అర్హత ఉన్న వారిని జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.జనవరి 20,21 తేదీల్లో పోలింగ్ భూతులలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని జనవరి 1వ తేది 2024 నాటికి 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా పేరు నమోదుచేసుకోవాలన్నారు. రెండు చోట్ల ఓటరుగా నమోదు ఉండకూడదన్నారు. అందోల్ నియోజకవర్గంలో మొత్తం 2,50,866 మంది ఓటర్లు ఉండగా,1,27,347 మంది స్త్రీలు, ,, 1,23,512 మంది పురుషులు ఓటర్లు, ఇతర ఓటర్లు 6గురు ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మూడు నెలల్లో వచ్చిన ఓటరు నమోదు ధరఖాస్తులను పరిశీలిస్తామన్నారు.గత ఎన్నికల్లో నియోజకవర్గంలో 85 శాతం పోలింగ్ నమోదైందని, జరుగబోయే ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని 90 శాతానికి పెంచడంలో అందరూ సహకరించాలన్నారు.పోలింగ్ శాతం పెంచేందుకు కళాశాలల్లో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలను చేపట్టి ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తామని, కొత్త ఓటరుగా నమోదుచేసుకునే విధంగా 12న శుక్రవారం జోగిపేటలో 2కె రన్



ఏర్పాటుచేడంతో పాటు రంగోలి, చునావ్ పాఠశాల వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 8న ఓటరు తుదిజాబితాను విడుదల చేస్తామన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ జహీరాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గొల్ల కురుమ సంఘ అధ్యక్షులు రమేష్ బాబు యాదవ్, సీనియర్ పాత్రికేయులు జై శ్రీనివాస్ శాస్త్రి అన్నారు. మహమ్మద్ ఖిజర్ యాఫై ఏర్పాటు చేస్తున్న క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ప్రోత్స హం కలుగుతుందన్నారు. పట్టణ కేంద్రంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో గురువారం ఖిజర్ యఫై గోల్డ్ కప్ టోర్నీలో భాగంగా ఐదవ రోజు రెండు మ్యాచులు సాగాయి. మొదటి మ్యాచులో టాస్ ముఖ్య అతిథి నియోజకవర్గ గోల్లకుర్మా అధ్యక్షుడు రమేష్ యాదవ్ టాస్ వేసి ఐదవ రోజు ఆటలను ప్రారంభించారు. మొదటి పోటీలో భాగంగా కలిమ్ ఎలెవన్ జైనూర్ మరియు ఎస్కె ట్రేడర్స్ మచిరెడ్డి పల్లి మధ్య జరిగిన పోటీలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కలిమ్ జైనూర్ ఎలెవన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేయగా 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఎస్కె ట్రేడర్స్ ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయడంతో కలిమ్ ఎలెవన్ జైనూర్ 1 పరుగు తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. జైన్ ప్రిన్స్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిథులు జె శ్రీనివాస్ శాస్త్రి (బ్రాహ్మణ సమాజ్) చేతుల మీదుగా ఇచ్చారు. రెండవ మ్యాచులో టాస్ గెలిచిన గ్రీన్ సిటీ అచ్చం పెట్ మొదట టాస్ గెలిచి ఫీల్డ్ ఎంచుకోగా, మొదటగా బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 189 పరుగులు అలౌట్ అవ్వడంతో 190 పరుగుల లక్ష్యంతో



బరిలోకి దిగిన గ్రీన్ సిసి అచ్చంపేట 17.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అల్ రౌండర్ గా రాణించిన అంగద్ రామ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిథి జమతే ఇస్లామి అధ్యక్షుడు జహీరాబాద్, కిద్మత్ బ్యాంక్ మేనేజర్ మొహమ్మద్ నాయిమొద్దీన్ చేతుల మీదుగా ఇచ్చారు. కార్యక్రమంలో టౌర్ని అధికార ప్రతినిదు లు రాములు నేత, సయ్యద్ మహేబూబ్ అలీ నవ తెలంగాణ, శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వాసు నాయక్, సంజు రాథోడ్, తెలంగాణ వికలాంగ వేదిక అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, అజ్మత్, పాషా, శెట్టి వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఫోరం కృషి అభినందనీయం

నవతెలంగాణ జోగిపేట

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తెలుగు ఫోరం రూపొందించిన పదవ తరగతి ఉత్తమ ఫలితాలకు దిక్సూచిని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన వేదికపై తెలుగు ఫోరం జిల్లా కన్వీనర్ డా.పూర్ణకృష్ణ, తెలుగు ఫోరం కుటుంబ సభ్యులతో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండేవిధంగా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దడం పట్ల తెలుగు ఫోరం కుటుంబ సభ్యుల కృషిని అభినందించారు. గత ప్రశ్నాపత్రం, పాఠ్యాంశాలలోని పరీక్షలలో పదేపదే అడిగే ముఖ్యమైన ప్రశ్నల విశ్లేషణ, పార్ట్‌బీకి సంబంధించిన, అన్ని అంశాలను ఒకే దగ్గర చేర్చి దాతల సహకారంతో ఈ పుస్తకం ప్రచురించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై కున్న అభిమానాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ పుస్తకం ఉపాధ్యాయుని కరదీపికగా పని చేస్తుందనడం లో ఏమాత్రం సందేహం లేదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం సూచనలు, జిల్లా కలెక్టర్ ప్రణాళికలతో ప్రత్యేక తరగతులు నిర్వహించుకుంటున్నామన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించే దిశలో తెలుగు ఫోరం వారు అందిస్తున్న ఈ బుక్లెట్ ప్రశంసనీయమైనదని, ఫోరం సభ్యులందరి ఐక్యతతోనే ఇది సాధ్యమైందని అన్నారు.



భాషా సేవే లక్ష్యం

తెలుగు ఫోరం జిల్లా కన్వీనర్ డాక్టర్ పూర్ణ కృష్ణ

విద్యాశాఖ ప్రోత్సాహం, జిల్లా డిసిఇబి సూచనలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సహకారం, అందడంవల్లనే ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది. దీని వ్యయము ఆకుల శ్రీనివాస్ యుపిఎస్ కంబాలపల్లి, కంప్యూటర్ సహకారము వేముల నాగభూషణం జడ్పిహెచ్ఎస్ శివంపేట అందించారు.అన్ని ప్రభుత్వ పాఠశాల లతో పాటు మోడల్ స్కూల్స్, కేజీబీవీలకు మైనార్టీ పాఠశాల లకు అందించనున్నాము.. తెలుగు భాషను జిల్లా వ్యాప్తంగా సమున్నతముగా నిలపడమే తెలుగు ఫోరం లక్ష్యం ఉన్నారు.

సంస్కృతులకు నిలయం భారతదేశం



నవతెలంగాణ జహీరాబాద్

భారతదేశం బహుముఖ నాగరికతలు సంస్కృతుల దేశమని, ఇక్కడ అన్ని మతాలు, సంస్కృతుల ప్రజలు నివసిస్తున్నారని శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణాలోని ఆదర్శవంతమైన డిగ్రీ కళాశాల బహుత్వంలో ఏకత్వానికి ఉదాహరణ అన్నారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతిలో అభివృద్ధి చెందడం ద్వారా దేశం పేరును జ్ఞానోదయం చేయాలన్నారు. కళాశాలలో ట్రస్ట్ నిర్వహించిన అంతర్ కళాశాల రంగోలీ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పీడీ అల్లర్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడారు. డాక్టర్ మహమ్మద్ అస్లాం ఫారూఖీ ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సామాజిక కార్యకర్త పిడె యెల్లార్డి స్వాగతం పలికి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా పోటీ పడే విధంగా సర్వతోముఖాభివృద్ధికి నాణ్యమైన విద్యను అందజేస్తోందన్నారు. ఈ పోటీల్లో జహీరాబాద్ పట్టణంలోని డిగ్రీ కళాశాలల విద్యార్థులు 34 జట్లు పాల్గొన్నాయి. జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఈశ్వరి, శ్యామల ప్రథమ బహుమతి రూ.15 వేలు, వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థినులు సరిఖ, హారిక ద్వితీయ బహుమతి రూ.10 వేలు, జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఐశ్వర్య, నాహారిక తృతీయ బహుమతి రూ.5 వేలు సాధించారు. కన్సోలేషన్ బహుమతుల్లో ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థినులు పూజా సాత్విక, జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అరుణ విజయశ్రీ, ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యశోధ, కావేరిలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమ కన్వీనర్‌లుగా శ్రీమతి శకుంతల మేడమ్ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సురేంద్రరెడ్డి పొలిటికల్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సామాజిక కార్యకర్త అర్చన, శారదా అరుణ కౌలాస్ సిద్ధ వ్యవహరించారు. ఈ రంగోలి పోటీల్లో విద్యార్థులు కళాత్మక నైపుణ్యంతో సంక్రాంతి పండుగను, గంగా జమ్నీ సంస్కృతిని చాటిచెప్పే చిత్రాలను ప్రతి ఒక్కరూ చూసి విద్యార్థుల ప్రదర్శనలకు అందించారు. . విద్యార్థుల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని పీడె ఎల్లారెడ్డి ట్రస్టు అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు సీపీఐ నిరంతర కృషి



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు సాంప్రదాయ రంగవల్లులు తీర్చిదిద్దుతూ ముగ్గులు వేసేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జలాలొద్దీన్‌తో కలిసి ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వి.ప్రకాష్‌రావు మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలు నేటి తరానికి తెలియజేయడానికి సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాజొద్దిన్, సిపిఐ నాయకులు రుబీనా బేగం, ఆర్. లక్ష్మి జిల్లా కౌన్సిల్ సభ్యుడు షఫీ హైమద్, పట్టణ కార్యదర్శి వినోద, నాయకులు శంకరప్ప రమేష్, ముస్తఫా, గోపాల్ , బుజ్జమ్మ, అనుసుజ, దివ్య వాణి, సంధ్య, నిర్మల, సాదిక్ అలీ, వహీదా, రోహిమా తదితరులు పాల్గొన్నారు.

22 వరకు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చు



నవతెలంగాణ జహీరాబాద్

ఈ నెల 22వ తేదీ వరకు నూతన ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకోవచ్చని ఆర్డీవో వెంకటారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 20 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 19 20 తేదీలలో బూతులలో ప్రత్యేక అధికారులను కూడా నియమించనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మ్యాస్ ఫెయిర్



నవతెలంగాణ జోగిపేట

జోగిపేటలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో గురువారం మ్యాథ్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అందోలు మండల విద్యాధికారి బండి కష్ణ, రాష్ట్ర పీఆర్‌టీయు మాస పత్రిక సంపాదకవర్గ సభ్యుడు ఆకుల మాణయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ల అర్పించారు. విద్యార్థులు గణితం ప్రాజెక్టులు రూపొందించి, ఆయా ప్రాజెక్టుల వివరాలను వివరించి ఆకట్టుకు న్నారు. మొత్తం 180 మంది విద్యార్థులు గణిత ఫెయిర్‌లో పాల్గొని 124 రకాల ప్రాజెక్ట్‌లను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎండి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, టీఆర్‌పిఎస్ఎంఏ ముఖ్య సలహాదారుడు లింగాగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, అందోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, రిషి ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగిరెడ్డి, సెయింట్ అంథోని పాఠశాల అధ్యాపకుడు కిషన్, సీఆర్‌పీ విష్ణువర్ధన్‌రె డ్డిలతో పాటు ఉపాధ్యాయులు స్వాతి, అరుణ దేవి, రజిత, నరేందర్ పాల్గొన్నారు.

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యానగర్ విద్యార్థులు జ్యోయల్ తయారు చేసిన యాక్సిడెంట్ ప్రీ మెంటర్ ఆన్ బ్లైయిన్డ్ టర్నింగ్ ప్రాజెక్టుకు జిల్లాస్థాయి మొదటి బహుమతిని కలెక్టర్ ఎస్పీ అందజేశారు. జాహ్నవి, అఖిలశ్రీ తయారు చేసిన ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి పొందారు. సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యానగర్ చైర్మన్ ఆంథోని రెడ్డి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రకరకాల రంగవల్లికలు గొబ్బెమ్మలు తో అలంకరించారు. విద్యార్థుల హరిదాసుల వేషాలు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రమీల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలి

మత్స్యశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి
మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ఫిర్యాదు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్ : గతంలో చనిపోయిన మత్స్య కార్మిక సంఘం సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా ఇవ్వని అధికారులను సస్పెండ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం కోరారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా 2020-21, 2021-22 సంవత్సరంలో 38 మంది అర్హులైన కుటుంబాలకు ప్రమాద బీమా చెల్లించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మెదక్ మత్స్యశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్టు నరేష్‌ను 2022 నవంబర్ 14వ తేదిన సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్‌డిఓ నరసింహారావును మెదక్ నుంచి బదిలీ చేశారు. వీరిద్దరిని ఆఫీసు నుంచి పంపించారు. సస్పెండ్ అయిన టైపిస్టు నరేష్‌ను మత్స్యకార్మిక కార్యాలయంలో పనిచేయుటకు గత పాలకులు ప్రమేయంతోనే విధుల్లో చేరారని ఆరోపించారు. జిల్లాలో ప్రమాదానికి గురైన 38 మంది కుటుంబ సభ్యులకు రావలసిన పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి 38 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికారుల తప్పిదం వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావును కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు బాబు, సులోచన, నాగమణి, బాలరాజు, లలిత బ్రహ్మం, లింగం, తదితరులు పాల్గొన్నారు.




విద్యా వైద్యం ప్రధాన లక్ష్యంగా మెదక్‌ను అభివృద్ధి చేస్తా

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- నాగపూర్ బీటీ రోడ్డు నాణ్యత లోపం
- పీఆర్ఏఈ సల్మాన్‌పై సర్పంచ్ రాజేందర్ రెడ్డి అగ్రహం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లాలో విద్య, వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన తీరులాగానే పని చేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులను హెచ్చరించారు. గురువారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావును ఎంపీపీ శేరి నారాయణరెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాడి సర్పంచ్ యామి రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కరెంటు సమస్యలు సర్వసభ్య సమావేశంలో తెలియజేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. నాగపూర్ గ్రామానికి మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేదని, మూడు కిలోమీటర్ల రోడ్డును మూడు గంటలలో సంబంధిత అధికారులు లేకుండానే కాంట్రాక్టర్ రోడ్డు వేశారని నాగపూర్ సర్పంచ్ ఒంటరి రాజేందర్ రెడ్డి ఆరోపించారు. పంచాయతీరాజ్ ఏఈ సల్మాన్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ బీటీ రోడ్డును మూడు గంటలలో మూడు కిలోమీటర్ల మేర నాణ్యత లేకుండా వేసి, సైడ్ మట్టి పోయకుండా ఉండడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని మండిపడ్డారు. బీటీ రోడ్డు విషయంలో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మెదక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పిఆర్ఏఈ సల్మాన్ కాంట్రాక్టర్‌కు కొమ్ముకాస్తూ బీటీ రోడ్డును పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని ఆరోపించారు. మండల సర్వసభ్య సమావేశంలో పిఆర్ఏఈ సల్మాన్ సమాచారం లేకుండా మాట్లాడటం పట్ల పలువురు సర్పంచులు మండ పడ్డారు. తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ మండలంలో నూతనంగా 2100 రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధుల మాటను పట్టించుకోవడంలేదని సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆరోపించారు. సర్పంచ్ సుభాష్ మాట్లాడుతూ సర్దన గ్రామంలో మత్స్యకార సొసైటీల సభ్యత్వం కోసం రూ. 3 వేల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. గ్రామాలలో పూర్తిగా మద్యం బెల్ట్ షాపులను రద్దుచేసి, బెల్టు షాపులను నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు ఎక్సైజ్ ఎస్సైకి సూచించారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో విద్యా, వైద్యం ప్రధానమని, జిల్లాలలో గంజాయి, బెల్ట్ షాపులపై ఎంక్వయిరీ చేసి సప్లై చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బురుపల్లి ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని, తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై మండిపడ్డారు. సర్వసభ్య సమావేశం పూర్తయ్యే వరకు ప్రతి అధికారి పాల్గొనాలని ఎంపీడీవో శ్రీరాంకు సూచించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అధికారులు ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో శ్రీరామ్, మెదక్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఆయా శాఖ అధికారులు నాగ మాధురి, డాక్టర్ లక్ష్మణ్, శ్రీహరి ఎంపిటిసిలు అర్చన శ్రీనివాస్, జ్యోతి సిద్ది రెడ్డి, స్వప్న దుర్గారావు, రాజయ్య, మంగ్య నాయక్, సర్పంచులు మంద శ్రీహరి, రేణుక రమేష్, సవిత శ్రీకాంత్, దేవగౌడ్, సరిత సాయి గౌడ్, లింగం, లక్ష్మీనారాయణ, కిషన్ నాయక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.7.56 లక్షలు



నవతెలంగాణ-కౌడిపల్లి
కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం భక్తుల మధ్య లెక్కించారు. నల్ల పోచమ్మ ఆరు నెలలకు సంబంధించిన హుండీని లెక్కించగా రూ.7.56 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. లెక్కింపును దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్, ఇన్స్పెక్టర్ రంగారావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన ఆదాయం దేవాదాయ శాఖ బ్యాంకు ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. హుండీలో వచ్చిన బంగారు, వెండి ఆభరణాలు జత పరచడం జరుగుతుందన్నారు. వేములవాడకు చెందిన స్వచ్ఛంద సంస్థ మహిళలు హుండి ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది రాజు, అశోక్ భక్తులు పాల్గొన్నారు

సింగూర్ నీటి విడుదల రైతులకు ప్రయోజనకరం

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-మెదక్
సింగూర్ నీటి విడుదల రైతులకు ప్రయోజనకరమని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్లో అదనపు కలెక్టరు రమేష్‌తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల వల్ల రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ ఏసయ్యా, ఈఈ శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు



నవతెలంగాణ-మెదక్
వినికిడి లోపం గల విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు డీఈఓ రాధాకిషన్ పేర్కొన్నారు. గురువారం మెదక్ ఎమ్మార్సిలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షల కోసం నిర్వహించిన శిబిరానికి అహ్మదాబాద్‌లో గల వి హేయర్ సంస్థ నుంచి వైద్యులు హాజరయ్యారన్నారు. ప్రత్యేక అవసరాలు గల వినికిడి లోపమున్న వివిధ మండలాలకు చెందిన 60 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. అర్హులకు ప్రభుత్వం ఆమోదంతో బోన్ కండెక్షన్ డివైస్ ఉచితంగా అందించడం జరుగుతుందని డీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి నీలకంఠం, సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్ ప్రత్యేక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శేరిపల్లిలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహణ

నవతెలంగాణ-నార్సింగి : వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, ఎస్బిఐ, ఏపీజీవీబీ బ్యాంకు, ఉజ్వల పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్లు సంబంధించి దేవి గ్యాస్ ఏజెన్సీవారు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. అలాగే రైతులకు ఎన్నడూ లేని విధంగా ఏటా రైతు భరోసా ఇవ్వడం, ఆయుష్మాన్ భారత్ పథకం కింద సామాన్య వైద్య కార్డులు, వీధి వ్యాపారులకు రుణాలు అందిస్తోందని తెలిపారు. అదేవిధంగా రైతులకు డ్రోన్ ద్వారా మందు పిచికారీ పద్ధతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏఈఓ దివ్య, నార్సింగి వైద్యులు కరుణశ్రీ, మోహన్ రావు, శ్రీనివాస్ వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు

నవతెలంగాణ-మెదక్ టౌన్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు మరొక సారి అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ డా. కె హుస్సేన్ తెలిపారు. జనవరి 31వ తేది వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసక సహాయ కేంద్రంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకొని అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ డా. కె హుస్సేన్ తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ అభ్యాసక సహాయ కేంద్రాన్ని లేదా కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల రెడ్డిని, 7382929698 ఫోన్ నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

మతాల కతీతంగా గ్యార్వీన్ ఉత్సవాలు

నవతెలంగాణ-చేగుంట : మండల పరిధిలోని గ్రామం మక్కరాజుపేటలో ఆస్తానా ఎ ఖాద్రియా సజ్జాదా నషీన్ డాక్టర్ సూఫీ నయ్యర్ (హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా అధ్యక్షుడు) ఆధ్వర్యంలో గ్యార్వీన్ ఉత్సవాలు మతాలకతీతంగా "గంగా జమునా తహిజీబ్"గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూఫీ మాట్లాడుతూ మక్కరాజుపేటలోని ఆస్థానా ఎ ఖాద్రియా పీరాన్ ఎ పీర్ గౌస్ ఎ ఆజం దస్తగీర్‌లో గ్యార్వీన్ ఉత్సవాలు నిర్వహించామన్నారు. ఇస్లాం మత గురువు, పుణ్య పురుషుడు గౌస్ ఎ ఆజం ఆజ్ఞల అనుసారంగా ప్రతి ఏడు గ్యార్వీన్ ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. ఈ ఆచారాన్ని ప్రపంచ వ్యాప్తంగా పాటిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, విశ్వేశ్వర్ రావు, సమి పటేల్, అబ్దుల్ లతీఫ్, ఒబెద్ పటేల్, బాబర్ ఖాద్రీ, అక్బర్, షకీల్, తాలిబ్, రంగా, వెంకటి, శేఖర్, భక్తులు సర్వ మతాల వారు గ్రామస్తులు పాల్గొన్నారు.

దారి కోసం కుంట కట్టను ధ్వంసం చేసిన వ్యాపారులు




నవతెలంగాణ-నార్సింగి
తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం కొనుగోలు చేసిన భూమికి దారి కోసం కుంట కట్టను ధ్వంసం చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని సుమారు 40 నుంచి 50 ఎకరాల వ్యవసాయ భూములను కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన కొంత మంది వ్యాపారులు గతంలో కొనుగోలు చేశారు. వారు కొన్న భూమికి చేరడానికి దారి లేదు. దారి కోసం రెచ్చిపోయిన వ్యాపారులు మండల కేంద్రంలో ఉన్న తాడ్వాయి కుంట కట్టను జెసిబితో ధ్వంసం చేశారు. తాడ్వాయి కుంట సర్వే నెంబర్ 294లో 2.14 ఎకరాలు ఉంటుంది. పక్క నున్న రైతులకు సైతం సమాచారం ఇవ్వకుండా రెండు రోజులుగా జెసిబితో కుంట కట్టను ధ్వంసం చేయడంతో పాటు రైతులు తమ కుటుంబ సభ్యుల స్మశాన వాటిక కోసం ఉంచుకున్న స్థలాన్ని ఆక్రమించి రోడ్డు వేసుకున్నారు. కుంట కట్ట ధ్వంసం చేసి రోడ్డు వేసుకున్న విషయంపై ఇరిగేషన్ ఏఈ ప్రదీప్ రెడ్డిని ఆరా తీయగా కుంట కట్ట ధ్వంసం విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. స్థానిక తహశీల్దార్, సర్వేయర్లకు పురమాయించి ఇరిగేషన్ ఆక్ట్ ప్రకారం కట్టను ధ్వంసం చేసిన భూవ్యాపారులపై కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. చేగుంట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కొండాపురం బాలరాజు గౌడ్ కుంట కట్ట ధ్వంసం విషయాన్ని అధికారులకు సమాచారం అందించారు. కుంట కట్టను ధ్వంసం చేసిన భూ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వారిపై కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారి 44 కి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్లు 291, 292, 293 లతో వారికి సంబంధం లేకున్నా రోడ్డును వేయడం కోసం జెసిబి వినియోగించడంపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బాలరాజు గౌడ్ కోరారు.

సిద్ధార్థ విద్యాసంస్థలో సంక్రాంతి సంబురాలు

- ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సతీమణి శివాని రెడ్డి



నవతెలంగాణ-మెదక్
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిద్దార్థ విద్యాసంస్థలో జరిగిన సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని సిద్దార్థ స్కూల్‌లో సిద్దార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, సంధ్యారాణిల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ సతీమణి శివాణి రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల ముగ్గులను వేశారు. బోగి పర్వదినం రోజు చేసే బోగి మంటలతో పాటు చిన్నారులకు బోగి పండ్ల కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. శివాని రెడ్డి మహిళలు, చిన్నారులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో భాగంగా మొదటి బహుమతి అవంతి గెలుచుకోగా, రెండవ బహుమతి మాలతి, మూడవ బహుమతిని వారణాసి సౌమ్య, పి. సౌమ్య, శిరీషలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపిపి చందనా ప్రశాంత్ రెడ్డి, కౌన్సిలర్‌లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, దాయర లింగం, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్‌లు బట్టి సులోచన, జ్యోతి, హరిత, కీర్తి రితీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేశ్, డా. పవన్, భూపతి, హరిత, గూడూరి శంకర్ గౌడ్, నాగరాజు, సంగమేశ్వర్, సాయి, రమేశ్, దేవులాతో పాటు సిద్దార్థ పాఠశాల సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు



నింగినంటే పండగంట
ధాన్యరాసుల సిరుల పంట
చూడముచ్చట గొబ్బెమ్మనంట
సంకురాతిరి వేడుకంట...
ఊరంతా పచ్చని తోరణాలు
ముంగిట ముత్యాల ముగ్గులు
అలినీలవేణుల అలజళ్ళు
సంక్రాంతి వేడుక సందళ్ళు




నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్
తూప్రాన్ గీతా స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. ఒకవైపు పాలపొంగులు, భోగిమంటలు మరోవైపు హరిదాసుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణం పులకించిపోయింది. అందంగా గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులతో తీర్చిదిద్దిన ప్రాంగణం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆడిపాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బి.రాఘువేందర్ గౌడ్, డైరెక్టర్, మున్సిపల్ కౌన్సిలర్ నారాయణ గుప్త ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ విద్యార్థులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-చేగుంట
చేగుంట పట్టణంలో రిషి మెమోరియల్ పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల క్యాలెండర్‌ను మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ పాఠశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మండలంలోని వల్లభాపూర్ యుపిఎస్ పాఠశాలలో భోగి సంబరాలను ఘనంగా నిర్వహించారు. హరిదాసుల నృత్యాలు, వివిధ వేషధారణలతో అలరించారు. పోలంపల్లి ప్రాథమిక పాఠశాల, బ్రిలియంట్ పాఠశాల, పలు పాఠశాలలలో సంక్రాంతి వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు సైతం గాల్లోకి వదిలారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పరమేశ్వర్ రెడ్డి, సిద్ధ రాములు, బ్రిలియంట్ కరస్పాండెంట్ కృష్ణ కుమార్, కరెస్పాండెంట్ సత్యనారాయణ, చైర్‌పర్సన్ సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట
సంక్రాంతి పండగ సందర్భంగా మండల పరిధిలోని చల్మెడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. చిన్నారి విద్యార్థినీలు రంగులతో చాలా అందంగా ముగ్గులను వేసి పలువురి మన్ననలు పొందారు. సంక్రాంతి సెలవులు రావడంతో ముందస్తుగా గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మోహన్, మమత, నవీన్, రత్నాకర్, శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



భూమి శిస్తుకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు ఓబన్న

కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్
భూమి శిస్తుకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు వడ్డే ఓబన్న అని, స్వాతంత్ర పోరాటంలో చేసిన వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంచార జాతికి చెందిన వడ్డే కులంలో సుబ్బన్న, సుబ్బమ్మలకు 11 జనవరి 1807లో వడ్డే ఓబన్న జన్మించారన్నారు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి స్థాపించిన సైన్యానికి సైన్యాధిపతిగా ఉంటూ పోరాటాలు చేశారని, స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర కీలకమని, వారి వీరోచిత పోరాటాల స్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అధికారి నాగరాజు, మనోహర్, సుమన్, నర్సింలు, బీసీ సంఘం అధ్యక్షుడు దుర్గసాయిలు, ఎల్లయ్య, పెంటయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అక్రమాల పాల్పడితే చర్యలు తప్పవు

డీఆర్‌డీఓ శ్రీనివాస్



నవతెలంగాణ-కౌడిపల్లి
ఉపాధి హామీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో భాగంగా 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో గత సంవత్సరం చేపట్టిన ఉపాధిహామీ పనుల పరిశీలనలో భాగంగా ఎస్ఆర్‌డి, డిఆర్పి బృందాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రూ.5,81,00,094 పనులకు సంబంధించిన రికార్డులు, మస్టర్ల నివేదిక పనుల్లో ఎక్కడ పొరపాట్లు, తప్పులు చేసినా ఎస్ఆర్పిఏ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడ తప్పులు చేసినా వారిపై రికవరీ, పెనాల్టీ విధించటం షోకాస్ నోటీసులు సస్పెండ్లు ఉంటాయన్నారు. తప్పనిసరిగా చట్టం ప్రకారం ఉపాధి హామీ పనులు పనిచేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మట్టి పనుల్లో భాగంగా రూ.1.60 లక్షల అవకతవకలు జరిగినట్లు తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ శ్రీహరి, అంబుడ్స్‌మెన్ ప్రభాకర్, క్వాలిటీ కంట్రోలర్ రమాకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో పుణ్యాదాస్, ఎస్ఆర్పి, డిఆర్పి, టీఏలు , పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు పాల్గొన్నారు

మైనంపల్లి బర్త్‌డే పాటల సీడీ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట
మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 57వ బర్త్‌డేను పురస్కరించుకొని బుధవారం రాత్రి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో ఆయన స్వగృహంలో పాటల సీడీని ఆవిష్కరించారు. పాటల సీడీని రూపొందించడంలో ప్రొడ్యూసర్‌గా ఎంఎస్ఎస్ఓ నిజాంపేట మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మైనంపల్లి సేవా కార్యక్రమాల గురించి ఆయన ఉదారత స్వభావాన్ని క్లుప్తంగా వివరించి పాడడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామాలలో నీటి ఇబ్బంది ఉన్న చోట్ల బోర్లు వేయించి నీటి సమస్యను తీర్చడంలో మైనంపల్లి హనుమంతరావు ముందున్నారన్నారు. గతంలో ఆరోగ్యపరంగా ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడితే కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఆకుల బాలయ్య, చలిమేటి నరేందర్, పంజబాబు, గాయకుడు వల్లపు స్వామి, సామల మహేష్, తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్ అభివద్ధిపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి భేటీ



నవ తెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ నియోజకవర్గం అభివద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారని మాజీ ఎమ్మెల్యే, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గం అభివద్ధిపై జిల్లా మంత్రితో ఆయన చర్చించారు. అంతకుముందు జిల్లా అభివద్ధిపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో మౌలిక సదుపాయాలు, ప్రజా అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో మౌలిక సదుపాయాలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివద్ధిపై దష్టి పెట్టాలని తాను కోరినట్లు తెలిపారు. నిధులకు కొరత లేదన్నారు. త్వరలోనే అధికాలతో సమీక్ష ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కావాల్సిన మౌలిక సదుపాయాలను గుర్తిస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో మెదక్ జిల్లా వాసి

రెండవ బహుమతిని దక్కించుకున్న స్ఫూర్తి



నవతెలంగాణ-మెదక్
రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో మెదక్ జిల్లా వాసి స్ఫూర్తి రెండవ బహుమతి కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6వ తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలల్లో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో మెదక్ జిల్లా వాసి స్ఫూర్తి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుమతితో డిసెంబర్ 22న మెదక్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఇదే నెల 5,6వ తేదీల్లో శిల్పారామం, హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుంచి వివిధ అంశాలలో 34 మంది కళాకారులు ఈ పోటీలలో పాల్గొనగా అందులో నుంచి స్ఫూర్తికి ఉపన్యాస పోటీలో రెండవ బహుమతి రావడం అభినందనీయమని తెలిపారు. యువజన సర్వీసుల శాఖ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ నందు ఈ నెల 12న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్ఫూర్తికి డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శుక్రవారం | 12 జనవరి 2024 | www.navatelangana.com

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ

నవ తెలంగాణ - సిద్దిపేట



ఈ నెల 17వ తేదీ వరకు జరిగే రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలా ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లకు సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పాటించాలనీ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ వారోత్సవాల్లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు నిర్వర్తించాల్సిన విధుల గురించి సూచనలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ సి హెచ్ ప్రసాద్ మాట్లాడుతు జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు. కార్యక్రమములో జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి రంజిత్ రెడ్డి, కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. వాసం శ్రీనివాస్, డా. సీహెచ్ మధుసూదన్, డా. పల్లవి, బి. కృష్ణయ్య, డా. మహేందర్, డా. ఎం శ్రద్దానందం, డా. కె. రాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రజ్ఞాపూర్‌లో విద్యార్థులందరూ ముందుగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి సంబరాల్లో గాలిపటాలను ఎగురవేశారు. విద్యార్థులు చిన్న మట్టి కుండలో పాలను పొంగించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు మధురాల శ్రీనివాస్ బహుమతులను ప్రదానం చేశారు. వెంకటమ్మ ప్రేమలత భాగ్యమ్మ, లక్ష్మీ, కళ్యాణి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం

- సివిల్ సప్లై గోదాం నుండే బియ్యం సరఫరా కాలేదంటున్న డీలర్లు
- గోదాంలో బియ్యం నిల్వలు లేకపోవడమే కారణమంటున్న అధికారులు
- పండుగ వేళ ఆందోళనలో ప్రజలు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలోని పలు గ్రామాలతో పాటు చేర్యాల పట్టణ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ నేటికీ ప్రారంభం కాలేదు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ బియ్యం పంపిణీ ప్రారంభం కాకపోవడంతో ప్రజలు రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. చేర్యాల పట్టణం తోపాటు మండలంలో 33 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో పట్టణంలో 10 దుకాణాలు ఉన్నాయి. పండుగ వేళ బియ్యం పంపిణీ చేయకపోవడంతో పిండి వంటలు ఎలా చేసుకోవాలని పలువురు రేషన్ దుకాణాల డీలర్లను ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది. సివిల్ సప్లై గోదాం నుండి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా లేకపోవడం వల్లే పంపిణీ చేయలేక పోతున్నామని డీలర్లు చెబుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.ఏది ఏమైనప్పటికీ పండుగ వేళ రేషన్ బియ్యం పంపిణీ జాప్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే సకాలంలో బియ్యం పంపిణీ జరగడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు



చేర్యాలలోని సివిల్ సప్లై గోదాంలో సంబంధిత ప్రభుత్వ అధికారి లేకపోగా సిద్దిపేట సివిల్ సప్లై గోదాంలో విధులు నిర్వహిస్తున్న అధికారికే చేర్యాల గోదాం ఇంచార్జీగా నియమించడంతో బియ్యం సరఫరాలో జాప్యం జరుగుతుందనే ఆరోపణలు సైతం లేకపోలేదు.చేర్యాల సివిల్ సప్లై గోదాంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించిన కంప్యూటర్ ఆపరేటర్ ద్వారానే బియ్యం సరఫరా చేస్తున్నారు. రేషన్ డీలర్లు బియ్యం సరఫరా విషయంపై గోధాంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి శ్రీనివాస్ ను ప్రశ్నిస్తే గోదాం ఇంచార్జీ అధికారి దుర్గయ్యను అడగమని చెబుతున్నారని, ఇంచార్జీ అధికారిని అడిగితే స్టేజ్ 1గోదాం నుండే సకాలంలో బియ్యం సరఫరా జరగడం లేదని,తాము సైతం ఈ విషయంపై జిల్లా అధికారులకు తెలిపామని బదులిస్తున్నారని తెలిపారు.

సమీపిస్తున్న పండుగ

సంక్రాంతి పండుగ సమీపిస్తున్నప్పటికి నేటి వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడం సరికాదని ప్రజలు పేర్కొంటున్నారు. పండుగ వేళ బియ్యం పంపిణీ చేయకపోతే పిండి వంటలు ఎలా చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నామని చెబుతుందని,కానీ పండుగ వేళ బియ్యం పంపిణీ నేటికీ ప్రారంభం కాలేదని,ఇప్పటికైనా అధికారులు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసి పంపిణీ ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సివిల్ సప్లై గోదాం నుండే తమకు బియ్యం సరఫరా లేదు: రేషన్ డీలర్లు

ప్రజలకు బియ్యం పంపిణీ విషయమై రేషన్ డీలర్లను ప్రశ్నిస్తే సివిల్ సప్లై గోదాం నుండే తమకు బియ్యం సరఫరా లేదని, దీంతో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయలేక పోతున్నామని తెలిపారు. చేర్యాల పట్టణంలో 10 రేషన్ దుకాణాలు ఉన్నాయని, నేటికీ ఏ ఒక్క రేషన్ దుకాణానికి బియ్యం సరఫరా జరగలేదని అన్నారు. పండుగ సమీపిస్తుండటంతో ప్రజలు రేషన్ దుకాణాల వద్దకు వస్తూ వెళుతున్నారని, గ్రామాల్లో బియ్యం పంపిణీ చేస్తున్నప్పటికి చేర్యాల పట్టణంలో బియ్యం పంపిణీ ఎందుకు చేయడం లేదని ప్రజలు తమతో వాగ్వాదానికి దిగుతున్నారని వాపోయారు. అధికారులు సకాలంలో బియ్యం సరఫరా చేయాలని డీలర్లు కోరుతున్నారు.

సరిపడా బియ్యం లేవు : తహసీల్దార్

రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా సివిల్ సప్లై గోదాంలో రేషన్ దుకాణాలకు సరఫరా చేయడానికి సరిపడే బియ్యం లేవని, స్టేజ్ 1గోధాంల నుండే సరిపడ బియ్యం సరఫరా లేకపోవడం వల్లే జాప్యం జరుగుతుందని తెలిపారు. ఒకటి,రెండు రోజుల్లో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా పూర్తవుతుందని ప్రజలెవరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.

ఎంఎస్పీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కనకయ్య

నవతెలంగాణ-నంగునూరు



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన ఆరెపల్లి కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాతి భవిష్యత్తుపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ పదవి అప్పగించిన జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు అందుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ - సిద్దిపేట



ఢిల్లీలో కేంద్ర హౌసింగ్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ మనోజ్ జోషి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు గురువారం అందుకున్నారు. 2022-2023 సంవత్సరానికి దేశ రాజధాని ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని ప్రగతి మైదానంలోని భారత మండపంలో అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి చాలా ఉందని అన్నారు. సిద్దిపేట పట్టణ అభివృద్ధి, సిద్దిపేట పట్టణం ఈ రోజు ఇంత పరిశుభ్రంగా కనిపించడం వెనుక హరీశ్ రావు కృషి చాలా ఉందని అన్నారు. పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాత్ర కూడా చాలా ఉందని చెప్పారు. ప్రజలందరు సిద్దిపేట పట్టణ పరిశుభ్రతకు ఆన్ లైన్ ఓటింగ్ ద్వారా ఓటు వేసి ఈ అవార్డు రావడానికి సహకరించారని అన్నారు. అభినందనలు తెలియజేశారు. ఒక లక్ష జనాభా కలిగిన పట్టణాలలో క్లీన్ సిటీ పట్టణాలకు అవార్డులు ప్రకటించడంతో సిద్దిపేట పట్టణానికి 2023 స్వచ్ఛ సర్వేక్షన్ క్లీన్ సిటీ అవార్డు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ రోనాల్డ్ రాస్,ఆర్ డి ఎమ్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మల్లికార్జున్, సానిటరీ ఇన్స్పెక్టర్లు సతీష్, వనిత, మాధవి, ఏ.ఈ.మహేష్, ఎన్వీరాల్మెంట్ ఇంజనీర్ దిలీప్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన రైతు వర్దోలు రాజయ్య వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ తోటను ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం క్షేత్ర పరిశీలన చేశారు. ఆయిల్‌పామ్ తోట వేసినా రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులకు నీటి యాజమాన్యం,సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులకు వివరించి చెప్పారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఏల్పుల అయిలయ్య, ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, ఆయిల్ ఫెడ్ అధికారి నితీష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు బసవరాజు రాములు, రాజయ్య, రైతులు యాదయ్య, బాలమల్లు ,నరసింహులు, కనకయ్య , మహిళా రైతు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సంహిత హైట్ అండ్ రన్ కేసును రద్దు చేయాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్

రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడేసే విధంగా పార్లమెంట్లో హోం శాఖ మంత్రి అమిత్ షా పెట్టిన బిల్లు న్యాయ సంహిత హిట్ అండ్ రన్ 106(1)(2)ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పబ్లిక్, ట్రాన్స్పోర్ట్ ఆధ్వర్యంలో 10 నుంచి 14 వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం అనేది డ్రైవర్లు కావాలని చేసేది కాదని ప్రమాదం జరగకుండా ప్రత్యామ్నాయాలు మార్గాలు చూడకుండా ప్రమాదంలో మరణిస్తే డ్రైవర్ అక్కడే ఉండి కేసు నమోదు చేస్తే అప్పుడు డ్రైవర్‌కు రెండు నుంచి 5 సంవత్సరాల జైలు శిక్ష అని, ప్రమాదంలో మరణించిన తర్వాత డ్రైవర్ అక్కడి నుండి పారిపోతే ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.పది లక్షల జరిమానా విధించాలని బిల్లు రూపొందించారన్నారు. కొద్దిరోజుల తర్వాత దీనిని దేశవ్యాప్తంగా అమలు చేస్తామని కేంద్ర హోం మంత్రి



ప్రకటించారని తెలిపారు. ఇతర దేశాల్లో ప్రమాదాలకు గల కారణాలు వెతికి అనంతరం శిక్షలు విధిస్తారని, భారత దేశంలో మృతి చెందిన కుటుంబాల సౌకర్యార్థం కేసులు మార్చడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టం వల్ల డ్రైవర్ల ప్రాణాలకు ముప్పు ఉంటుందన్నారు. కుటుంబాన్ని పోషించుకునేందుకు డ్రైవర్ వృత్తిలో చేరితే డ్రైవర్ కుటుంబాలకు భద్రత లేదన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేషు ,వెంకటేశు ,బాలరాజు ,రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన దాసరి రాజు

నవతెలంగాణ-సిద్దిపేట



నూతనంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.అనురాధను గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎస్ఎస్‌సీఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు తెలిపారు. విద్యార్థులు విద్యా పరిరక్షణ కోసం చేసే న్యాయపోరాటాలకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నాయకులు మొగిలి రాకేష్ , తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు ముమ్మురంగా సాగుతున్నాయి. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కృషితో రూ.300 కోట్లతో 62 ఎకరాల విస్తీర్ణంలో నర్మెట గ్రామంలో ఆయిల్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు కోసం 4 నెలల క్రితం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కర్మాగారం పనులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డ సోమిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం గడప దాటకముందే అబద్ధం ఊరంతా చుట్టి వచ్చినట్టుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మన నాయకుడు రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందు చూపుతో ఇంత పెద్ద ఫ్యాక్టరీ పనులు చేయిస్తున్నారని తెలిపారు. పంటను తూకం వేయడానికి ధర్మకాంట నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు సెక్యూరిటీ సిబ్బంది కోసం గదుల నిర్మాణం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, అనగోని పర్శరాములు,రేకులపల్లి కొటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సల్కం మల్లేశం సేవలు అభినందనీయం

పోతారంలో మాస్కులు, క్యాలెండర్ల పంపిణీ



నవతెలంగాణ -దుబ్బాక

మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన సల్కం మల్లేశం యాదవ్ గత కొంతకాలంగా అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి అన్నారు. గ్రామస్తుల అవసరాలకనుగుణంగా మల్లేశం యాదవ్ విరివిగా సేవలందిస్తున్నాడని కొనియాడారు. గురువారం మల్లేశం యాదవ్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన మాస్కులు, క్యాలెండర్లను సర్పంచ్ జనార్దన్‌రెడ్డితో కలిసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సల్కం మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని కోరారు. ఉప సర్పంచ్ ఇస్తారి, బహుజన్ సమాజ్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షుడు సుద్దాల రాజు, మాజీ సర్పంచ్ బాలకిషన్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్రపై సమీక్షించాలి

అదన కలెక్టర్ గరిమా అగర్వాల్



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ శ్రీ అజయ్ గుప్తా పర్యటనలో భాగంగా సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్ నేతృత్వంలో గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై సమావేశం నిర్వహించారు. అజయ్ గుప్త గారు అన్ని శాఖల బ్యాంకులు, హెల్త్ గ్యాస్ ఏజెన్సీల డ్రోన్ డెమోలు ఆయుష్ కార్డు సమస్యలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన సందర్శిస్తారు. అనంతరం ఈ నెల 13న మళ్లీ జగదేవ్‌పూర్ మండలం గ్రామం చాట్లపల్లి పర్యటించి వెంటనే సిరిసిల్ల జిల్లాకు వెళతారు. అనంతరం ఢిల్లీకి ప్రయాణమై వెళ్తారు ఈ కార్యక్రమంలో (డి ఎం హెచ్ ఓ)(డీ ఏ వో)(డిపిఓ) (ఎంపీడీవో) ఎస్ (డి వై ఎస్ ఓ) (డీఈవో) (డీఎఫ్ఓ) కార్యక్రమంలో . సత్యజిత్ ఎల్‌డిఎం సిద్దిపేట జిల్లా నుండి పాల్గొన్నారు.

బంగ్లవెంకటపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకునేల ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార రథం గురువారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటపూర్ గ్రామంలోని బీసీ కమిటీ హాల్ వద్ద నిర్వహించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహనా కలిపించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పతకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామం ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ బండారు మహేష్ ,మండల పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, గ్రామ నాయకుల మండల మోర్చ అధ్యక్షులు కుమార్ గౌడ్, నాయకులు నర్సింహులు, సన్విష్ రెడ్డి, శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువకులు భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దల సహకారంతో పాఠశాలకు పెయింటింగ్

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని మర్రిముస్త్యాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పలువురు గ్రామ పెద్దల సహకారంతో పెయింటింగ్ వేయించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ కోసం రంగులు వితరణ చేసిన గ్రామ పెద్దలు వంగా గాల్‌రెడ్డి, వంగా శ్రీనివాస్‌రెడ్డి, చంటి శ్రీధర్ సీఐ, భారతియోగ పీఠం మర్రిముస్త్యాల, ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ మర్రిముస్త్యాల బొడగం ధర్మారెడ్డి, వంగా గోపాల్‌రెడ్డి అలాగే ఐనాపూర్ గ్రామానికి చెందిన గణబోయిన మౌనిక ప్రవీణ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు అంజయ్య భూపతిరెడ్డి, విజయలక్ష్మి ప్రమోధిని, చింతల కనకయ్య, శారదలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వాసవీ సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ లో గురువారం అమావాస్య అన్నదాన వాసవీ సేవాసమితి ఆధ్వర్యంలో గౌరీశెట్టి మల్లయ్య, విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు వేణు అలేఖ్య దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద అమావాస్య అన్నదానం నిర్వహించారు. అలాగే ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద మహంకాళి లక్ష్మీప్రసాద్ దంపతులు, సరిత మరియు సుమంత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,ఇటిక్యాల సర్పంచ్ రావికంటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని అమావాస్య నాడు అన్నదానం నిర్వహిస్తే పితృ దేవతలకు,శాంతి కలుగుతుందని గజ్వేల్ లో గత 36 నెలల క్రితం ప్రారంభించిన అమావాస్య అన్నదానం కార్యక్రమం చూసి ఇతర ప్రాంతాల లో కూడా అమావాస్య అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది బిక్షపతి,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, రుక్మయ్య, సిద్దేశ్వర్, దొంతుల సత్యనారాయణ, నాగేంద్రం,శివకుమార్,సిరిపురం సత్యనారాయణ, గౌరిశెట్టి అలేఖ్య వేణు దంపతుల కుటుంబ సభ్యులు, మహంకాళి లక్ష్మి ప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి అలీ సేవలుఅవసరం

- కవి, రచయిత జయరాజు

నవ తెలంగాణ-గజ్వేల్

సమాజానికి విరాహత్ అలీ సేవలు అవసరమని, గజ్వేల్ మట్టిలో మాణిక్యం జన్మించాడని కవి రచయిత జయరాజ్ అన్నారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన గజ్వేల్ మట్టిబిడ్డ విరాహత్ అలీకి బుధవారం రాత్రి గజ్వేల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అక్షరాలు అచ్చిరావని ఆ అక్షరాలు చట్టసభల్లో లోకి వెళితే తమ బతుకులు ఏమిటో బయటకు వస్తాయని అన్నారు. గజ్వేల్ మట్టి బిడ్డను పైకిరానీయకుండా ప్రయత్నం చేసిందన్నారు. 33 జిల్లాలలో బలమైన టియుడబ్ల్యూజే సంఘంలో ఏకైక వ్యక్తి విరహత్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గజ్వేల్ ప్రజల అదృష్టం అన్నారు. మన బతుకుల చుట్టూ మనవారు ఉంటేనే రక్షణ ఉంటుందని అక్షరాలు వచ్చి అల్లుకుంటే భవిష్యత్తు ఏమవుతుందని గజ్వేల్ మట్టి బిడ్డను గుర్తించిన ఎదిగానీయ లేదన్నారు. జర్నలిస్టుల సమస్యలపై 24 గంటలు చర్చించే వ్యక్తి సభలకు వెళుతూ ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోవాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాలో జర్నలిస్టులు చాలామంది సీనియర్లు ప్రస్తుతం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. 20 నుండి 30 సంవత్సరాల జర్నలిస్టు వృత్తిలో పని చేస్తున్న చాలామంది విలేకరులు గత నాలుగైదు సంవత్సరాల నుండి ఈ వృత్తిలోకి వస్తున్న గంజాయి మొక్కల లాంటి వ్యక్తుల వల్ల అనేక ప్రమాదం నెలకొందని ఆవేదన చెందారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత అలాంటి వ్యక్తులను ఏరి పారేస్తానని హెచ్చరించారు. వారి మూలంగా సీనియర్లకు తలకు మించిన భారంగా ఉందన్నారు. ఒక్కొక్క మండలంలో 50 మంది జర్నలిస్టుమని



చెప్పుకుంటున్నారన్నారు. కనీసం ప్రెస్‌మీట్‌లకు కూడా సీనియర్లు వెళ్లని పరిస్థితి ఉందన్నారు. వారిని కూడా యాజమాన్యం ప్రోత్సహిస్తుందని, వారితో చర్చిస్తానని అన్నారు. తనను ఈ స్థాయికి గజ్వేల్ ప్రజలేతీసుకొచ్చారని గుర్తు చేశారు. అనేక పోరాటాల ద్వారా విలేకరులకు వచ్చే అనేక మౌలిక సదుపాయాలు సాధించుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల కుటుంబాలకు, జర్నలిస్టులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ కు చెందిన సామాన్య జర్నలిస్టు విరాహత్ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక కావడం చిన్న విషయం కాదన్నారు. భవిష్యత్తులో శాసనమండలి లేదా శాసనసభలో ఆయనకు అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్,



జెడ్పిటిసి మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు జహంగీర్, మాదాసు శ్రీనివాస్, డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, తెలంగాణ రాష్ట్ర చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ అలీ, సిద్దిపేట జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు రంగాచారి, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, గజ్వేల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎల్లారెడ్డి, విజయనందరెడ్డి, జమీల్, సత్యనారాయణ, నాయిని యాదగిరి, సురేందర్, మధుసూదన్ రెడ్డి, మునీర్, బాల్ నర్సయ్య, నర్సింలు, పరమేశ్వర్, కృష్ణ, కృపాకర్ రెడ్డి, జగన్, యాదగిరి, కిరణ్, జాలనీ యాదగిరి, నరసింహారెడ్డి, పరశురాం, విజయరావు, పవన్, రమణారెడ్డి, ఎల్లం, తాడం నర్సింలు, శంకర్, బాబా, శ్రీనివాస్, రంగారెడ్డి, సతీష్, యూసుఫ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ చారి, పులి బాలచంద్రం, మహేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు రామచంద్రం, వలి అహ్మద్, శశిధర్ శర్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, కళాకారులు షేక్ బాబా, దరువు అంజన్న, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

నవ తెలంగాణ-దుబ్బాక



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఉన్నత లక్ష్యం చేరుకునే దిశగా విజయం సాధించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్ ఆకాంక్షించారు. గురువారం సిద్దిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను, జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాసరెడ్డిలను దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు కర్నాల అక్షయ, దుద్దెడ అక్షయ, కర్నాల వరలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా విద్యార్థినులను, పీఈటి నరేష్‌ను అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ ప్రత్యేకంగా అభినందించారు. క్వాలిటీ రామస్వామి, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాదత్ అలీ, సీఆర్పీ పలువురున్నారు.

తహాశీల్దార్‌కు సీఎం రేవంత్ చిత్రపటం బహుకరణ

నవతెలంగాణ-చిన్నకోదూరు



చిన్నకోడూర్ తహసీల్దార్ జయలక్ష్మికి గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో సీఎం అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని విధిగా పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు విన్నవించినా కార్యరూపం దాల్చడం లేదని, దీంతో తామే సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మొదటగా ఎమ్మార్వో కార్యాలయంలో తహాశీల్దార్ జయలక్ష్మికి సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గొడుగు దిలీప్ కుమార్ ఫోటో బహుకరించినట్లు తెలిపారు. ఇకనైనా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గుడుమల్ల మల్లేశం, చౌడారం గ్రామ శాఖ అధ్యక్షుడు జెడల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానానికి దోహదపడుతున్న గ్రంథాలయాలు

- పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది

నవతెలంగాణ-కొండపాక



గ్రంథాలయాలు విజ్ఞానానికి దోహదపడతాయని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర పఠన కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ స్థానిక సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరెందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. సరిపోయే పుస్తకాలు గ్రంథాలయంలో ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారి రాజుకు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, పిఎస్ఆర్ సంస్థ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, సంపత్, అమర్, మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ జయంతి అదనపు కలెక్టర్ ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయిన అదనపు కలెక్టర్

కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. విద్యార్థులను వివిధ అంశాల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులతో మాట్లాడుతున్న సమయంలో పదో తరగతి చదువుతున్న రమ్య అనే విద్యార్థిని లేచి మీలాగా కావాలంటే ఏం చేయాలని ప్రశ్నించారు. చేయాల్సిందేమీ లేదని, కష్టపడి చదవాలని, చదువు పై శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ చెప్పారు. డిగ్రీ తర్వాత సివిల్స్ ప్రిపేర్ కావాలని అందుకు చిన్నప్పటి నుంచే చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదువుకోవాలన్నారు. డీఈఓ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

బీఆర్ఎస్వీ కుటుంబాన్ని పరామర్శించిన సోమిరెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్వీ నాయకులు తాటోజి భాను తండ్రి తాటోజీ ధనచారి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబాన్ని మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశానుసారం గురువారం రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలా లతా కృష్ణ, వెంకటాపూర్ బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి కోటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, బిఆర్ఎస్వీ నాయకులు పుట్ట నరసింహులు, చల్లారం రాజశేఖర్ రెడ్డి, దుద్దెడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఉచిత కాంప్ నిర్వహించి హియరింగ్ ఇంపేరెడ్ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కమ్యూనిటీ మోబిలైజింగ్ ఆఫీసర్ రంగనాథ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ లో భాగంగా స్థానిక టిటిసి భవన్ లో మొత్తం 66 మందిని గుర్తించగా, అందులో 34 మంది అర్హులుగా గుర్తింపబడినారని తెలిపారు. వారికి సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి కొద్దిరోజులలో హియరింగ్ కిట్స్ వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెయిర్ ను సంస్థ సోషల్ వర్కర్స్ ఆదిత్య, యధుకృష్ణ , వివిధ మండలాల ఐఈఆర్ పి లు పాల్గొన్నారు.

మిరప పంటలో ఆకు ముడుత తెగుళ్లు

నవతెలంగాణ-నంగునూరు

ఇటీవలే వరంగల్, మహబూబాబాద్ జిల్లాలలో ఆకు ముడుత తెగులు బాగా వ్యాప్తి చెందాయని ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ పేర్కొన్నారు. దీంతో ఆ జిల్లాలో మిరప పంట బాగా నష్ట పోయారన్నారు. ఇది ముఖ్యంగా ఎండు మిర్చి పండించే పంటకు బాగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఇది నల్ల తామర పురుగు వలన వస్తుందన్నారు. మన జిల్లాలలో ఎక్కువగా పచ్చి మిర్చి పండిస్తారని, అయితే పచ్చి మిర్చి పంటకు చాలా తక్కువగా వ్యాపిస్తుందన్నారు. ఒక వేళ తెగులు వస్తే నివారణ చర్యలు పాటించాలన్నారు. ఫిప్రోనిల్ ఏ2మీ.లీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ట్రాస్పిడ్ ఏ5 మీ.లి. ఒక లీటర్ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి. పంట వేసే ముందు వేపపిండిని కలిపి ఒక ఎకరానికి వేయాలి. ఆర్గానిక్ ఎరువులు ఎక్కువగా వేయాలి. సలహాలు సందేహాల కోసం ఉద్యాన అధికారిని సంప్రదించాలన్నారు.

సంక్రాంతి సంబరాల్లోపాల్గొన్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక



కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొన్నారు. భోగి మంటలు రంగవల్లులు వేయడం, పాలు పొంగివ్వడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. పండుగలు సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తాయన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, సర్పంచ్ పోల్కంపల్లి, జయంతి, నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చేర్యాల



పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కండేయ, హనుమాన్ దేవాలయ ఆవరణలో గురువారం పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దూడం వెంకటేశం, యువజన సంఘం అధ్యక్షులు ఆడెపు మహేష్ అధ్యక్షతన పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మలిపెద్ది వెంకటేశం, కోశాధికారి నాగుల వెంకటేశం, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పీ ఆర్ ఓ గోనె కిషన్ రావు, కూడిక్యాల సరేష్, యువజన సంఘం కార్యదర్శి గోనె శివకుమార్, కోశాధికారి ఇప్పకాయల మల్లేశం, కొంపెల్లి కనకయ్య,కొక్కుల శ్రీహరి గోనె బిక్షపతి,పేర్ల నరహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు

నవతెలంగాణ -నంగునూరు



విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన నంగునూరు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలికలు రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గులను మహిళా ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు సేవలను అందించాలి

- కార్యకర్తలే నా బలం, బలగం
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు కావలసిన సేవలను అందించాలని, నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల, కొమురవెల్లి మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం చేర్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలే తన బలం, బలగమని, వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే తాను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందానని గుర్తు చేశారు. చేర్యాల ప్రాంత ప్రజలు చాలా గొప్పవారని, ప్రతి ఒక్క నాయకుడు, సర్పంచులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప, చేర్యాల, కొమురవెల్లి ఎంపీపీలు, ఉల్లంపల్లి కరుణాకర్, తలారి కీర్తన, కొమురవెల్లి జెడ్పిటిసి సిలువేరు సిద్దప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ చేర్యాల, కొమురవెల్లి మండలాల అధ్యక్షులు అనంతుల మల్లేశం, గీస బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్‌లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-రాయపోల్



తెలుగు సాంస్కృతిక సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వడ్డేపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. ఆ సంస్కృతి సంప్రదాయాలు పూర్వకాలం నుంచి కొనసాగుతున్నాయని కంప్యూటర్ ఆధునిక యుగంలో నేటి సమాజం సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్నామన్నారు. వాటి విలువలు, పద్ధతులు విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులందరూ మన పండుగలను ఆచార సంప్రదాయాలను మరచిపోవద్దన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందినప్పటికీ సంప్రదాయాలు కూడా ముఖ్యమని పెద్దలను గౌరవించడం ఇతరుల పట్ల ప్రేమతో ఉండడం చదువుతో పాటు సరైన క్రమశిక్షణ విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. అలాంటప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రజిని, సుధాకర్, వరప్రసాద్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

నవతెలంగాణ-మద్దూరు



కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే తన లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని, ఎవరు నిరుత్సాహంగా ఉండకూడదని ఆయన కోరారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. జనగామ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి నీలిమ ఆసుపత్రిలో వైద్యపరంగా ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ప్రతి సంక్షేమ పథకం జనగామ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే తన లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, రేబర్తి పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కర్ర అరుణ, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు తగదు

నవతెలంగాణ-దుబ్బాక



మచ్చలేని మల్లెపువ్వు వంటి స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అని, ఆయనపై కాంగ్రెస్ , బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీచేసి డిపాజిట్ కూడా దక్కించుకోలేని చెరుకు శ్రీనివాస్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. గురువారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పీఏసీఎస్ అవినీతిలో ఎమ్మెల్యేకు వాటా ఉందని, నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్ని కబ్జాకు పాల్పడ్డ వారికి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అండగా ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు శ్రీనివాస్ రెడ్డికి లేదని, మరో మారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే శ్రీనివాస్ రెడ్డిని నియోజకవర్గంలో తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు. పీఏసీఎస్ డైరెక్టర్లు దుంపల మోహన్ రెడ్డి, కద్దూరి ప్రభాకర్ రెడ్డి, బానోతు రాంజ్యా ఉన్నారు.

దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బహుమతుల దాత సహకారంతో మద్దూరు, దూల్మిట్ట మండలాల పాఠశాల విద్యార్థులకు గురువారం కబడ్డీ క్రీడలను నిర్వహించారు. క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిసాయని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. అనంతరం క్రీడలలో మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో దూల్మిట్ట పాఠశాల, బైరాన పల్లి పాఠశాల పాఠశాల విద్యార్థులు గెలుపొందడంతో వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు

ఇంకా వంటేరుకే వస్తున్న ప్రజా సమస్యల విజ్ఞప్తులు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో గ్రామాల్లో ప్రజల వ్యక్తిగత సమస్యలు ఇతర సమస్యలు రోజువారిగా విజ్ఞప్తులు వస్తున్నట్లు ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మీడియా ఇన్చార్జి హైమద్‌లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వందల మంది వస్తున్నారన్నారు. దీంతో ఒంటేరు ప్రతాప్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లోనే ఉండే పరిస్థితి ఏర్పడింది. తమ పరిధిలో లేదని చెప్పినా నియోజకవర్గ ప్రజలు నిత్యం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు వస్తున్నారన్నారు. ముఖ్యమైన సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకపోతున్నట్లు హైమద్ తెలిపారు. అయితే గతంలో నియోజకవర్గంలో ముఖ్యమైన నేతగా ఒంటేరు ప్రతాప్ రెడ్డి పనిచేయడం వల్ల అనేక సమస్యలు విజ్ఞప్తులను ఆయనకు అందించారు. పార్టీ కార్యకర్తలు నిత్యం అందుబాటులో ప్రతాప్ రెడ్డి ఉంటున్నట్లు ఆయన చెప్పారు

నూతన ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ-సిద్దిపేట



సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులు కూడా ముగ్గులను వేశారు. భోగి మంటలు వేసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మూర్షద్ గడ్డ దర్గా ఉత్సవాలు


నవతెలంగాణ-సిద్దిపేట



ముర్షద్ గడ్డలోని దర్గా ఆశ్రమంలో గంధం, చాదర్ జెండాలతో, కవ్వాలి భజనలతో ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీమ్ షరీఫ్ చిస్తీ, సాబెర్ షరీఫ్ చిష్తి, ఖాజా ముజఫరుద్దీన్, అఫ్జలుద్దిన్ చిష్తి, జైరాం రెడ్డి చిష్తి, ప్రభుదాస్ చిస్తి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని గజ్వేల్ బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్వామి వివేకానంద విగ్రహం ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు మొద్దు రాజు, పులిగారి స్వామి గౌడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు హాజరు కానున్నారని తెలిపారు. అదే మాదిరిగా వక్తగా మెదక్ విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి సుభాష్ జాదేవ్ కార్యక్రమానికి హాజరు కానున్నారని తెలిపారు. విగ్రహ ఏర్పాటు కోసం పరోక్షంగా ప్రత్యక్షంగా సహకారం అందించిన వారందరూ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

నవభారత్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంక్రాంతి వేడుకలను నిర్వహించుకునే తీరును ముగ్గులతో వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి, డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ వినిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మద్దూరు



సంక్రాంతి పండుగకు ఊరెళ్లే వారు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇండ్లకు తాళాలు వేసి చుట్టుపక్కల వారికి చెప్పి వెళ్లాలన్నారు. దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.

ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-కొండపాక



స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 217వ జయంతిని కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద గురువారం నిర్వహించారు. కొండపాక ఒడ్డెర సంఘం నాయకులు రేపాక స్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి సంఘం సభ్యులు అందరూ కలిసి అభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16,17 వ వార్డు పరిధిలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. శివాలయం కాలనీలో డ్రైనేజ్ కాలువ పగిలిపోయిందని, దానికి మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. 16, 17 వార్డులో మధ్యన మహతీ ఆడిటోరియం వెనుకాల రోడ్డు మధ్యలో నుంచి డ్రైనేజీ కాలువ ఉందని, అది పగిలి పోయి కృంగి పోయిందన్నారు. వాహనదారులు, నడుచుకుంటూ వెళ్ళేవారు పడిపోయే ప్రమాదం ఉందని కాలనీవాసులు అంటున్నారు. వెంటనే మున్సిపల్ పాలకవర్గం మరమ్మత్తులు చేసి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఎస్టీయూ నూతన క్యాలెండరను ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బస్వారాజు కనకయ్య, ఎస్టీయూ మండల అధ్యక్షుడు రచ్చ కనకయ్య, ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల స్వర్ణకుమార్, మండల ఉపాధ్యక్షులు యండి కాజా, నాయకులు కిష్టయ్య, మజార్ అలీ, సర్వర్ , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ కుటుంబాన్ని పరామర్శించిన సోమిరెడ్డి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్వీ నాయకులు తాటోజి భాను తండ్రి తాటోజీ ధనచారి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబాన్ని మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశానుసారం గురువారం రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ ఎలా లతా కృష్ణ, వెంకటాపూర్ బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి కోటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, బిఆర్ఎస్వీ నాయకులు పుట్ట నరసింహులు, చల్లారం రాజశేఖర్ రెడ్డి, దుద్దెడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్య పరీక్షలు

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఉచిత కాంప్ నిర్వహించి హియరింగ్ ఇంపేరెడ్ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కమ్యూనిటీ మోబిలైజింగ్ ఆఫీసర్ రంగనాథ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ లో భాగంగా స్థానిక టిటిసి భవన్ లో మొత్తం 66 మందిని గుర్తించగా, అందులో 34 మంది అర్హులుగా గుర్తింపబడినారని తెలిపారు. వారికి సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి కొద్దిరోజులలో హియరింగ్ కిట్స్ వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెయిర్ ను సంస్థ సోషల్ వర్కర్స్ ఆదిత్య, యధుకృష్ణ , వివిధ మండలాల ఐఈఆర్ పి లు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బ్రహ్మచారి, ఉపాధ్యక్షులుగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా కృష్ణ, సలహాదారులుగా సంజీవ్, సురేందర్, కిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకటేశం, లక్ష్మణ్, రవి, సంపత్, స్వామి పరమేశ్వర్, సతీష్, విష్ణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

జెడ్పీహెచ్ఎస్‌లో సంక్రాంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మద్దూరు



సంక్రాంతి సంబరాలలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి సాహితీ, రెండవ బహుమతి శృతి, మూడవ బహుమతి శివానిలు గెలుపొందడంతో వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సర్వర్, కాజా, శ్రీనివాస్, కార్తీక్, రామకృష్ణ, జావిద రజిని వఖిల్ స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ. హత్నూర

చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వడ్డేపల్లి గ్రామానికి చెందిన సాకలి ప్రభాకర్(బబ్లు 30) జీవన ఉపాధి కోసం సంగారెడ్డి పట్టణంలో నివాసం ఉండేవాడు. ఇటీవల వడ్డేపల్లి గ్రామానికి వచ్చాడు. వ్యక్తిగత కారణాల వల్ల గురువారం తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులోని ఓ చెట్టుకు వైరుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతునికి ఒక కూతురు ఉంది. మృతుని భార్య చాకలి మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

జిన్నారంలో మా సంకల్పం

నవతెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం మా సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు విద్య వైద్య వ్యవసాయంతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అంశాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వి ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్, శ్రీనివాస్, యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు దోమడుగు రమేష్, పల్నాటి శ్రీనివాస్ ,వెంకటేష్, జిన్నారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ జిన్నారం

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం జిన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిన్నారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సర్వేయర్ రామభద్రం ,స్థానిక నాయకులు కోరబోయిన నరేష్, పల్నాటి భాస్కర్, సోలక్పల్లి గోపాల్ రెడ్డి, విష్ణు మూర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు

పెరిగిన వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



'ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నా పట్టించుకోవడం లేదు. పెరిగిన వేతనం అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి' అని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనం అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న కాంట్రాక్ట్, పేషెంట్ కేర్, శానిటేషన్, స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. కార్మికులకు కాంట్రాక్టర్ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వేతనాలు చెల్లించకుండా తక్కువ చెల్లిస్తున్నారన్నారు. అన్ని హాస్పిటల్స్‌లో ప్రభుత్వం నిర్ణయించిన రూ.15,600లలో కార్మికుడికి రూ.12,093 చెల్లించి మిగిలినవి పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలలో జమ చేయాల్సి ఉందని, కాంట్రాక్ట్ సంస్థలన్నీ కుమ్మక్కై రాష్ట్రవ్యాప్తంగా రూ.10,500, రూ.11 వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం చెల్లించే విధంగా హాస్పిటల్స్ అధికారులకు, కాంట్రాక్టర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్స్ను పర్మినెంట్ చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వాటాలు ప్రతినెలా జమ చేయాలన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. ఐడీకార్డు, యూనిఫాం, బ్లౌజులు, షూస్, ఇతర పరికరాలు సరిపడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి, కిరణ్, శోభ, మరియమ్మ, రమాదేవి, అలీమా, రత్నయ్య, సునీత, అనిత, నిఖిత, రాజు పాల్గొన్నారు.

దుబ్బాక పీఏసీఎస్‌లో రూ.కోటి అవినీతి







అవినీతిలో ఎమ్మెల్యేకు వాటా: చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పీఏసీఎస్‌లో రూ.కోటి అవినీతి జరిగిందని, ఈ అవినీతిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వాటా ఉందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. రైతులు చెల్లించిన పంట రుణాల సొమ్ము, ఉద్యోగుల పీఎఫ్ డబ్బులు, ఎరువుల విక్రయం ద్వారా వచ్చిన డబ్బులను చైర్మన్ కైలాష్, గత సీఈవో లక్ష్మారెడ్డి, మరి కొంతమంది డైరెక్టర్లు కలిసి భారీ అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. గురువారం సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని కొన్ని ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని, ఇందుకు కొంతమంది అధికారులు సహకరించారని, వారిని కాపాడేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి యత్నిస్తున్నట్లు ఆరోపించారు. అవినీతికి పాల్పడ్డ వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్ ,నర్మెట ఏసు రెడ్డి కొంగర రవి,కడుదూరి నరేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్, ఆకుల భరత్,ఇస్తారిగల్ల మల్లేష్ ,బాస మధు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అవినీతిలో చైర్మన్, సీఈఓల హస్తం

దుబ్బాక పీఏసీఎస్‌లో జరిగిన అవినీతిలో చైర్మన్ కైలాస్, గత సీఈవో లక్ష్మారెడ్డి హస్తముందని వైస్ చైర్మన్ కాల్వ నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గజభీంకార్ బాలరాజు ఆరోపించారు. 11 మంది డైరెక్టర్లతో కలిసి చైర్మన్ కైలాష్‌ను తొలగించాలంటూ ఇటీవలే జిల్లా అధికారులకు అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేసినట్లు వెల్లడించారు. గురువారం దుబ్బాకలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట విలేకరులతో వారు మాట్లాడారు. పీఏసీఎస్‌లో అవినీతికి పాల్పడ్డ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్, బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. పిఏసిఎస్ అవినీతిలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి హస్తముందని వారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవినీతి సొమ్ము రికవరీ అయ్యేదాకా తమ న్యాయపోరాటం ఆగదని హెచ్చరించారు. పీఏసీఎస్ డైరెక్టర్లు, బానోతు రాంజయ్య, బోయ యాదగిరి ఉన్నారు.

ఎమ్మెల్యే కేపీఆర్ బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తుర్రు

పీఏసీఎస్ అవినీతిలో సీఈవో లక్ష్మారెడ్డి,జిల్లా పీఏసీఎస్ అధికారులదీ హస్తం ఉందని పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్ ఆరోపించారు.కాంగ్రెస్,బీజేపీ నాయకులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని,బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేస్తుర్రని మండిపడ్డారు.గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తాను బాధ్యతలు స్వీకరించిన వెంటనే కరోనా లాక్ డౌన్ వచ్చిందని దీంతో తాము సొసైటీ పై దృష్టి పెట్టలేదన్నారు.రూ.18 లక్షల యూరియా స్టాక్ ను లేకున్నా ఉన్నట్లుగా గతంలో పనిచేసిన సీఈఓ లక్ష్మారెడ్డి తమను తప్పుదారి పట్టించాడని వెల్లడించారు.రూ.40 లక్షల పైచిలుకు అవినీతికి పూర్తి బాధ్యుడు సీఈఓ లక్ష్మారెడ్డి అని దీంట్లో కొందరు పీఏసీఎస్ జిల్లా అధికారుల హస్తముందని ఆరోపించారు. కాంగ్రెస్,బిజెపి నాయకులవి అసత్య ఆరోపణలని కొట్టి పారేశారు. పీఏసీఎస్ డైరెక్టర్లు దుంపల మోహన్‌రెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, భానోతు రాంజ్యా, కడుదూరి ప్రభాకర్ రెడ్డి,బోయ యాదగిరి ఉన్నారు.



సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ ఝరాసంగం

ఝరాసంగం మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో గురువారం కరస్పాండెంట్ నాగన్న ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

నవ తెలంగాణ పుల్కల్

పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

నవతెలంగాణ-సంగారెడ్డి, కొమురవెల్లి

సంక్రాంతి పండగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు గురువారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ నాయకులు కార్తీక్, రాజు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణాన్ని నిలిపివేయాలి

కాళ్లు మొక్కినా కనికరించని సర్పంచ్‌పై అధికారులకు ఫిర్యాదు
బాధితుడు కోనేటి సమ్మయ్య



నవతెలంగాణ-బెజ్జంకి

అయ్యా..సర్పంచ్‌గారు బ్రతుకుదెరువు కోసం ఊరు విడిచి ఇతర ప్రాంతానికి పోయామయ్య. తాము నివసించిన భూమిలో అక్రమంగా చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను నిలిపివేసి తమ భూమిని తమకు అందజేసి న్యాయం చేయండయ్యా. అని మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన కోనేటి సమ్మయ్య సర్పంచ్ కాళ్లు పట్టుకుని ప్రాధేయపడ్డాడు. ఇదంతా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల ఎదుట జరిగింది. కాళ్లు పట్టుకుని ప్రాధేయపడినా సర్పంచ్ కనికరించలేదని బాధితుడు వాపోయాడు. దీంతో తాము నివసించిన భూమిలో సర్పంచ్ చేపట్టిన అక్రమ పంచాయతీ భవన నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ తీరుపై పంచాయతీ రాజ్ శాఖ ఏఈకి బాధితుడు సమ్మయ్య ఫిర్యాదు చేశాడు. తాము నివసించిన భూమిని తమకు అందజేసి అధికారులు న్యాయం చేయాలని బాధితుడు అవేదన వ్యక్తం చేశారు.

న్యాయ సంహిత హిట్ అండ్ రన్ కేసును రద్దు చేయాలి

సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-ములుగు

పార్లమెంట్‌లో హోం శాఖ మంత్రి అమిత్ షా పెట్టిన బిల్లు న్యాయ సంహిత హిట్ అండ్ రన్ 106(1)(2) కేసును వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పబ్లిక్, ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో 10 నుంచి 14 వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడేసే విధంగా ఈ బిల్లు ఉందన్నారు. ములుగు మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం అనేది డ్రైవర్లు కావాలని చేసేది కాదని ప్రమాదం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూడకుండా ప్రమాదంలో మరణిస్తే డ్రైవర్ అక్కడే ఉండి కేసు నమోదు చేస్తే అప్పుడు డ్రైవర్‌కు రెండు సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల జైలు శిక్ష అని, ప్రమాదంలో మరణించిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పారిపోతే ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష పది లక్షల రూపాయలు జరిమానా ఇవ్వాలని కేసు రూపొందించడం జరిగిందన్నారు. కొద్దిరోజుల తర్వాత దీనిని దేశవ్యాప్తంగా అమలు చేస్తామని కేంద్ర హోం మంత్రి ప్రకటించారని తెలిపారు. ఇతర దేశాల్లో



ప్రమాదాలకు గల కారణాలు వెతికి అనంతరం శిక్షలు విధిస్తారన్నారు. కానీ దేశంలో మృతి చెందిన కుటుంబాల సౌకర్యార్థం కేసులు మార్చడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టం వల్ల డ్రైవర్ల ప్రాణాలకు ముప్పు ఉంటుందన్నారు కుటుంబాన్ని పోషించుకునేందుకు డ్రైవర్ వృత్తిలో చేరితే డ్రైవర్ కుటుంబాలకు భద్రత లేదన్నారు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటాచారి, బాబు, నర్సింలు, రాజు రమేష్, ఆంజనేయులు, బాలేష్, స్వామి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములపల్లి పాఠశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల ముగ్గులతో పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. ఇలాంటి కార్యక్రమాలతో మరింత ప్రోత్సాహం అందుతుందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణంలో గురువారం ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు నారోజు శంకరా చారి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

తెలంగాణ ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ 2024ను గురువారం శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం.సరళ ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల బాధ్యులు ఆకుల హరిదాసు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జనరల్ సెక్రెటరీ ఎండి అబ్దుల్ కరీం, జిల్లా కౌన్సిలర్ మురికి శ్రీనివాస్, కోహెడ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి. మెహమూద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్

నవతెలంగాణ-తొగుట

పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. గురువారం సీఐటీయూ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాలు జరుగుతున్న వీటిని పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో, కార్మిక చట్టాల మార్పు కోసం బీజేపీ నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను గుండు గుత్తగా కార్పొరేట్ ధనవంతులకు అప్పగిస్తూ లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ దేశ సంపదన లూటీ చేస్తున్నారని



మండిపడ్డారు. కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా కుల, మత వైషమ్యాలు సృష్టిస్తూ బీజేపీ పరిపాలన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు సంయుక్తంగా అఖిల భారత స్థాయిలో ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా నివాస ప్రాంతాల్లో ఉన్న కార్మిక వర్గ కుటుంబాలను కలిసి, కార్మిక వర్గంలో ప్రచారం చేయాలని కోరారు. బీజేపీ మతోన్మాద ప్రమాదాన్ని నివారించి మోడీని గద్దె దించడానికి కార్మికవర్గం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ ప్రభుత్వంలో ఆకలి, ఉపాధి, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి చావులు, ఆత్మహత్యలు రోజురోజుకీ పెరిగి ప్రపంచ స్థాయిలో మన దేశ సూచి దిగజారి పోతుందన్నారు. కార్పొరేట్, కమ్యూనల్ విధానాలు ఐక్యంగా కలిసి కార్మిక వర్గ ఐక్యతను దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తున్నాయని, దీనిని కార్మిక వర్గానికి అర్థం చేయించడానికి కార్మికులు, రైతులు ఐక్యంగా కలిసి మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నెల రోజులపాటు జిల్లాల్లో, మండలాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించి, ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్య క్రమంలో కార్మికులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం సీఐటీయూ తొగుట మండల కన్వీనర్‌గా ఈ.వసంతను ఎన్నిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్, నాగరాజు, ప్రభాకర్, స్వామి, మల్లేశం, ప్రవీణ,భాగ్య లక్ష్మి, స్వరూప, మహేశ్వరి, లక్ష్మి, తది తులు పాల్గొన్నారు.

పోరుగర్జన కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-చేర్యాల

ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఫిబ్రవరి 29న నిర్వహించ తలపెట్టిన పోరుగర్జన కరపత్రాలను చేర్యాల మండల కేంద్రంలో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలలో పట్టణాలలో రోడ్లు ఊడుస్తూ, మలమూత్రాలు ఎత్తిపోస్తూ జీవనం సాగిస్తున్న దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేల సంవత్సరాల నుంచి మాదిగలు చెప్పులు కుట్టి జీవిస్తూ అంటరానివారిగా సమాజం వెలివేసిన ప్రతి భారతీయుని పాదం కంది పోకుండా చెప్పులు కుట్టి జీవిస్తున్న సేవకులు మాదిగలు మాత్రమేనన్నారు. మనుషుల జీవితాలలో ఏ కార్యక్రమమైనా అందులో భాగమయ్యే మొదటి కళారూపం అయిన డప్పు కొడుతూ జీవనం సాగించే వారు కూడా మాదిగలు మాత్రమేనని తెలిపారు. ఎలాంటి శుభకార్యాలైన, అశుభకార్యాలైన డప్పు లేకుండా జరగదని, అలాంటి డప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టే వారికి సరైన గౌరవం దక్కడం లేదని వాపోయారు. గత ప్రభుత్వాలు బీసీ కులాలకు అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఆర్థిక సహాయం చేసింది కానీ మాదిగలకు సరైన గుర్తింపు



లభించలేదన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపులో మాదిగల పాత్ర ఎంతో ఉందన్నారు. కనీసం ఇప్పుడైనా వారిని గుర్తించి పెన్షన్ కల్పించి పారిశుద్ధ్య కార్మికులను పరిమినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో నిర్వహించే తలపెట్టిన పోరుగర్జన కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-తొగుట : ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు మండల అధ్యక్షులు పి.రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి మధిర గ్రామం వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల ముందస్తుగా విద్యార్థులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థులు గాలిపటాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, పిఆర్టియు తొగుట మండల అధ్యక్షులు పి.రామచంద్రారెడ్డితో పాటు ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

సతీష్ కుమార్ అసత్య ప్రచారాలు మానుకో

అక్కన్నపేట ఎస్టీ సెల్ నాయకులు

నవతెలంగాణ-అక్కన్నపేట

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అసత్య ప్రచారాలు మానుకోవాలని అక్కన్నపేట ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్, రాజు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఓడిపోయాక మతిభ్రమించిందన్నారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. లేదంటే రాబోవు రోజుల్లో రాజకీయ భవిష్యత్తు పూర్తిగా ఉండదని తెలియజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని, బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, కస్తూరిబా, ఆశ్రమ పాఠశాలల్లో కొంతమంది బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇప్పించారని, అందులో నిజమైన అభ్యర్థులు నష్టపోయారని అన్నారు. అక్కన్నపేట మండలం అంటేనే గిరిజన జనాభా అని, ఇప్పటికీ ఏ తండాను



కూడా అభివృద్ధి చేసిన పాపాన పోలేదని తెలియజేశారు. ఎలాంటి అభివృద్ధి చేయని ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని అన్నారు.ప్రభాకర్ అన్నపై లేనిపోని అబద్దాలు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరంటోతు రవి, సీనియర్ నాయకులు, శ్రీనివాస్ నాయక్, మోహన్ నాయక్, గుగులోతు భాస్కర్ నాయక్, చిన్న రాజు నాయక్, సుమన్ నాయక్, చాపా నాయక్, రాకేష్ నాయక్ పాల్గొన్నారు.